Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO,

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 31-8-41 ఆదివారము MADRAS, SUNDAY AUGUST 31, 1941 ★ No. 150

బావసంచారి-
తమాషా ఖులాసా

ఫిన్నులు
విపూరీ ప్రవేశించుట

315216

చర్చిలు రూజ్వెల్టు ప్రకటనపై ఈడెను మంత్రి వివరణ

యుద్ధ విజయమునకై ఆయుధోత్పత్తి అధిక్యావసరము

ఇప్పుడు తయారగుచున్నవి చాలవని ఈడెనుగారి అభిప్రాయము

యుద్ధానంతర పునర్నిర్మాణాశయ వివరణ

లండను, ఆగస్టు 30:—

"మేము గెల్చితీరనలెను. ఇంతవరకు పొందుచున్న గెలుపుతో అణిగిపోకుండ మిగులుచున్నాము. కాని విజయమునకై యింకను యుద్ధము చేయవలసియున్నది" అంటూ యివ్వాళ కమెంట్రీలో బ్రిటిషు విదేశాంగకార్యదర్శి ఈడెనుగారు మాట్లాడిరి.

ఆయుధోత్పత్తియందే విజయసూత్ర మున్నదనియు, ఇంతవరకు మిత్రమండలియు, వారితోనుండు దేశములును తయారుచేయుచున్న యుద్ధపరికరములుగాని, అమెరికా సప్లయి చేయునట్టివిగాని చాలవనియు, యుద్ధము ప్రపంచమునంతను ఆవరించునప్పటికి అవసరములు యెక్కువగనుననియు జెప్పిరి.

కాలప్రాముఖ్యము

అవసరమైనప్పుడు సామగ్రిని తనకు తన మిత్రదేశాలకు బ్రిటను సరఫరా చేయగలుగుట ద్వారా బ్రిటనుయొక్క జయము అంచనా వేయబడును. రష్యా బ్రిటనుకు మిత్రదేశంగా పోరాడుటవల్ల హిట్లరుకు విరోధులైన దేశముల మనుష్యబలము చాలా హెచ్చినవి వారు అద్భుతంగా రెండువేలమైళ్ల రంగమున పోరాడుచున్నారు. వారు అమితంగా ఆయుధసామగ్రిని వినియోగించుచున్నారు. మన అవసరములకు రష్యా అవసరములను కూడా మనం సరఫరాచేయవలెను. ఈవిధ్యుక్తములో ఎవ్వరూ తప్పకూడదు. పూర్తికృషి చేయకపోతే ప్రపంచబాధ పొడిగించినవారవుతారు. గత వేసవిలో జర్మనులకుండిన కవచితదళములు, విమానబలము మనకు ఫ్రెంచివారి బెల్జియనులకు ఉండినట్లయితే ఇప్పుడు జర్మనీ రెండు పెట్టరంగములలో యుద్ధం చేయవలసి యుండేది. మీరు విమానాలు ఇచ్చినందున మన వైమానికులు తమ ఆధిక్యత చూపినారు. అలాగే సైనికులు గూడ చూపించగలరు. అందువల్ల మనయుద్ధం జరుపుచున్న సైనికులకు ఆయుధము లిచ్చుటకిది సమయము. ఆ ఆయుధములు విజయము నిచ్చును. ప్రతివాడు తనశక్తి పూర్తిగా వినియోగించి ఉత్పత్తి చేయవలెను.

సోవియటు పోలెండు ఒడంబడిక, టర్కీకి బ్రిటిషు-రష్యను హామీసంగతి ప్రస్తావించి, టర్కీ, పోలెండు యుద్ధానంతర అంతర్జాతీయ వ్యవహారములలో ముఖ్యముగా నుండగలవు, రష్యాలో పోలిషు సైన్యము సిద్ధముగనుండుటకు సంతోషము, అని చెప్పి, ఈడెనుగారు ఇట్లనిరి:—

చర్చిలు రూజ్వెల్టు ప్రకటన అన్నిదేశాలకు పర్తించును

యుద్ధానంతర ప్రపంచము ఏ సూత్రములపై ఆధారపడియుండునో అవి చర్చిలు రూజ్వెల్టుగార్లు చరిత్ర ప్రసిద్ధమైన తమ సమావేశమప్పుడు చేసిన అష్టసూత్ర ప్రకటనలో తెలుపబడినవి. ఆప్రకటన అన్ని స్వతంత్రదేశములకు అధికారపత్రము. చిన్న పెద్ద దేశాలన్నిటికి సమానంగా వర్తించు సూత్రములను అది స్థాపించుచున్నది. తూర్పునగాని, పడమటగాని, ఏకచ్ఛత్రాధిపత్యముగాని, ఒకప్రాంతమున ఒకదేశము నాయకత్వము పహించు పద్ధతిగాని ఉండగూడదని అది తెలుపుచున్నది. యుద్ధానంతర ప్రపంచమున మన సుందరము కలిపి పనిచేయుట అవసరము. అట్లాంటిక్ మహాసముద్రములో అధ్యక్షు రూజ్వెల్టు, ప్రధాని చర్చిలుగార్లు సమావేశమగుటయనగా అది ఇద్దరుగొప్పవారి సమావేశము మాత్రమేగాదు. యుద్ధపైపెడు, బ్రిటిషు కామన్వెల్త్ ప్రజలు కూడుటమాత్రమేగాదు. నాజీజనును పొతిపెట్టుటకు తయారగుచున్న శవపేటికలో మరొక మేకుమాత్రమేగాదు. యుద్ధంసాగించుయుక్తి విషయములో నేగాక, శాంతికిగూడ మనకు ఆలోచనలున్నవని ఆసమావేశము ప్రకటించుచున్నది. యూరపుకు-ఆవును, జర్మనీకికూడ,—తాము దేనిని ఎంచుకొనవలెనో ఇప్పుడు తెలుసును. హిట్లరుయొక్క నూతన వ్యవస్థయో, మనదో ఎంచుకొనవీలున్నది.

జర్మనీపట్ల విధానము

యుద్ధానంతరము జర్మనీపట్ల మన విధానము ద్వివిధములుగా నుండవలెనని నేను ఇటీవల చెప్పినాను. జర్మనీ మళ్లీ ఆయుధములుధరించి, శాంతిప్రియులైన ప్రజలపై అధికారం సంపాదించడానికి వీలుగా కుండజేయుట మొదటిసంగతి. ఆప్రయత్నాలయనుభవం మనకు చాలినంత కలిగినది. కాని, ఆర్థికముగా కూలిపోయి జర్మనీ తన యిరుగుపొరుగు దేశాలకు ప్రపంచానికీ విపత్రాయము కాగూడదు. నేడు మరొక మెట్టు ముందుకు పోయి, ఈ రెండు ముఖ్యసూత్రములు యుద్ధానంతరం జర్మనీపట్లనే గాక, అన్ని అంతర్జాతీయ సంబంధములకు వర్తించవలెనని నేను ఇవాళ అంటున్నాను. చర్చిలు—రూజ్వెల్టు ప్రకటనకు ఆదే స్పష్టమైన అర్థము. తన ఇరుగుపొరుగు దేశములపై దురాక్రమణ యుద్ధం సాగించడానికి ఏ దేశానికి కూడ ఎప్పుడును వీలుండకూడదు. రెండో సంగతి, నిరంకుశంగా వ్యాపార విషయమున నియమములు వర్తింపజేసి, ఏదేశానికి కూడ దాని ఆర్థికస్థితికి తగిన సౌకర్యములు లేకుండ మూడ్చివేయకూడదు. రాజకీయ వ్యవహారములలో నేమి, ఆర్థికవ్యవహారములలో నేమి నిరంకుశత్వ మనగా అరాజకమన్నమాట. అంతర్జాతీయభద్రత లేనిదే మన కెవ్వరికి వ్యక్తిభద్రతగాని, దారిద్ర్యము, నిరుద్యోగము లేకుండ భద్రతయుండజాలదు. బ్రిటనులోనే గాక అన్ని దేశాలలోను ఆర్థికభద్రత లేనిదే అంతర్జాతీయ భద్రత ఉండజాలదు. లేమి, నిరుద్యోగమువల్లనే యుద్ధములు, కల్లోలములు కలుగుచున్నవి. మనమును, అన్ని స్వతంత్రదేశములలో ప్రతివారును శాంతి అవసరముల గురించి తెలుసుకొని, హుషారుగనుంటేగాని అంతర్జాతీయ భద్రతగాని ఆర్థిక భద్రతగాని చేకూరవు. 1918 లో యుద్ధం ముగిసినతర్వాత మన మంతా హాయిగా కూర్చొని ఉండవచ్చునని అనుకొన్నాము. ఇప్పుడు అంతకంటె బాగా గ్రహించినాము. యుద్ధంలో గెలవడానికి ఎంత పట్టుదలగా హుషారుగా నుండవలెనో, అటేవిధముగ శాంతివిషయములో హుషారుగా నుండవలెను. ఈవిషయములో మన యువకులు పూర్తిగా కృషిచేస్తారని నాఆశ.

త్యాగములు ఇంకా అవసరము

ఇక ముగిస్తాను. 15 మాసాల క్రిందటి స్థితికి ఇప్పటికి పోల్చిచూస్తే ధైర్యంవస్తుంది. మన అదృష్టం ఇంతగా మారుతుందని అప్పుడు ఎవరో అనుకొనియుండజాలరు. ఈ కష్టకాలములో మనలను నెట్టుకొనివచ్చిన మన నాయకుడు, విక్టర్ను చర్చిలుగారికి మనం ఎప్పుడును కృతజ్ఞులమై యుండవలసియున్నది. ఎవరునూ అంత బాధ్యతాభారమును వహించవలసి యుండలేదు. మే అది అతిశయోక్తి కాదు. చర్చిలుగారు తప్ప మరెవ్వరును అంత ఆచంచల ధైర్యంతో ఆ బాధ్యతను భరింపగలిగి యుండేవారుకారు. కాని, అంతటితో తృప్తిపడి, ఒకరికొకరు ఓదార్పుమాటలు చెప్పుకొనుచూ ఊరకుండుటకంటె వేరే నేర ముండదు. ఉత్పత్తివిషయంలో మనం తీవ్రమైన కృషి చేయవలసియున్నది. యుద్ధంయొక్క కడపటి నిర్ణయము అక్కడనే జరుగును. యుద్ధము క్రూరనిర్ణయసాధనము. కమెంట్రీలో మీరందరును త్యాగములు చేయవలసినదని కోరబడుచున్నది. ఇంకా కృషి, ఇంకా త్యాగం చేయవలెనని నేను మిమ్ము కోరుతున్నాను. తప్పించుకొనడానికి లేదు. విజయమా పరాజయమా యని మాత్రమే యెంచుకొనవలసియున్నది. స్వాతంత్ర్యమా, బానిసత్వమా యని మాత్రమే ఎంచుకొనవలసియున్నది. మనకు చావా, బ్రతుకా యని ఎంచుకొనవలసియున్నది. మనకు వశమైనంతవరకు మనము చేసే త్యాగములు వ్యర్థం కాకూడదని మనం నిశ్చయించుకొనవలెను. ఆ త్యాగం వ్యర్థంకాదని ఆశించుటకు కారణాలు నేడు కనపడుచున్నవి. ఈ మానవ బాధాసంకటమునుండి బయల్వెళవలి మనకును సమస్తమైన మానవులకును ఎక్కువ సౌఖ్యకరమైన ప్రపంచమునకు చేరగలమని మనం ఆశిస్తున్నాము.—అని ఈడెను గారు తమప్రసంగమును ముగించిరి.

అమెరికాసహాయము ఏ మూల?

రషియాకు పంపిన చమురుగూర్చి జపాను అభిప్రాయము

సింగపూరు, ఆగస్టు 30:—

వ్లాడివాస్టాకు లేవుద్వారా రషియాకు అమెరికా పంపుచున్న చమురు రషియా సేనలకు కొద్దిరోజులకు కూడచాలదు. కనుక దాని గూర్చి అట్టే బెంగపెట్టుకో నవసరం లేదని టోకియో రేడియోలో నేడు తెలుపబడెను.

బల్గేరియా రాజుకు డర్మనుల ఒత్తిడి

రష్యనులతో పోరాడనలెనని కోరుట

అంకారా, ఆగస్టు 30:—

బల్గేరియా దేశస్థితి నొక ప్రవాసమతాయులోని వాతావరణం మాదిరి యున్నట్లు యిక్కడ కందిన వార్తలు తెలుపుచున్నవి. బల్గేరియనులు రష్యాతో యుద్ధము చేయాలని జర్మనులు చాలా ఒత్తిడి పరుస్తున్నట్లు దేశస్థితిని ఆలోచించి బోరిస్ రాజు యింకా నిరాకరిస్తున్నట్లును వెంటనే పోరులో చేరాలని జర్మనులు తొందర పెట్టున్నారనియు తెలుపబడుచున్నది. బల్గేరియాలో జర్మనులకు వ్యతిరేకంగా ప్రచారము జరుగుచున్నది.

ఇరాను ఆక్రమణ

—(*)—

ఆంగ్ల - సోవియటు ఆధిపత్యము

అక్రమిత ప్రదేశ వివరణ

భద్రతకై టెహరానులో సైనిక శాసనము

రష్యను సేనల పురోగమనము

మాస్కో, ఆగస్టు 30:—

ఇరానులో రష్యనుసేనల ఆక్రమించిన ప్రదేశము త్వరగా, ముఖ్యంగ తూర్పు భాగమున, విస్తరింపబడుచున్నదని కడపటి వార్తలు తెలుపుచున్నది. బండ్ షా, గార్గను పట్టుకొనుట గాక, సోవియటు సేనలు ఇప్పుడు బందరు షాకు పడమట 40 మైళ్ల దూరమున నున్న బందరు గేజును పట్టుకొన్నారు. ఇది టెహరానుకు వెళ్లు రైలుమార్గమున నున్నది.

సోవియటు-టర్కిస్తాను సరిహద్దుకు దక్షిణమునున్న మెషెడ్ లో కూడ అవి ప్రవేశించినవి. రష్యాతో రాకపోకలకు కాస్పియను సముద్రమున ముఖ్యరేవైన పహ్లేవీనికూడ ఆక్రమించిరి. ఇరానుకు చెందిన కాస్పియను సముద్రం కోస్తా అంతా సోవియటు ఆధీనమైనదని చెప్పవచ్చును. మెఖాబాదునుగూడ సోవియటుసేనలు ప్రవేశించినవి. బ్రిటిషు పురోగమనమును గురించి మాస్కోపత్రికలు ప్రాముఖ్యంగా ప్రకటిస్తున్నవి.

బ్రిటిష్ సేనలుకూడా ముందుకు నడుచుచున్నవి

బాగ్దాదు, ఆగస్టు 30:—

ఇరానురాజు ప్రతిఘటన మానవలసినదని ఆజ్ఞాపించినందున, ఇరానులో బ్రిటిషుసైన్య పురోగమనము ఆగలేదు. వారు తమ లక్ష్యములకు నడుచుచుందురు. ఇరానులో బ్రిటిష్ నిశ్చయము పాప విస్మయం కలిగించినది. అతడు త్వరగా మంత్రివర్గాన్ని మార్చుటవల్ల పూర్వపుసంగతులకు బాధ్యతను పూర్వపు మంత్రివర్గముపై వేయదలచినట్లు తెలియగలదు.

ఆంగ్లో-రష్యను షరతులు

లండను, ఆగస్టు 30:—

ఇరాను పరిస్థితి పరిష్కారమునకుగాను ఆంగ్లో రష్యను సమష్టి షరతులు ఈవారాంతమున ఇరాను ప్రభుత్వమునకు తెలియజేయబడునట. అవి అందజేసేవరకు వారి స్వరూపముగురించి లండనులో తెలియజాలదుగాని, ఇరాను అంతరవ్యవహారాలలో సాధ్యమైనంత తక్కువ జోక్యం పుచ్చుకొనబడుననే మాట నిలబెట్టుకొనునని అనుకోవచ్చును. ఇటీవల సూచించిన ప్రకారము బ్రిటను, రష్యా వ్యవహారములకు రక్షణలు ఏర్పాటు చేసుకొనబడును.

ఆంగ్లో-సోవియటు ప్రభుత్వములు విధింపవలసియున్న షరతులను ఇరాను ప్రభుత్వము త్వరలో తెలుసుకొనగలదు. అవి ఉపద్రవంగా లేవు. కేవలం తాత్కాలికములే, అని ఈడెనుగారు చెప్పిరి.

టెహరానులో సైనికశాసనము

టెహరాను, ఆగస్టు 30:—

టెహరానులో సైనిక శాసనము, పత్రికలపై అధికారము, కర్ఫ్యూ విధించుచూ, ప్రభుత్వము జారీచేసిన ఉత్తరువులో ఇట్లు తెలుపబడినది:—

"ఇటీవలి సంఘటనలవల్ల ప్రజలు కొంత ఆందోళన పడవచ్చును. గుర్రాన్గ్రలు దానిని తమ స్వప్రయోజనానికి వినియోగించుకొనవచ్చును. అందువల్ల, భద్రత నిలబెట్టుటకుగాను సైనికశాసనము అమలుపరుచుటకు ప్రభుత్వము నిశ్చయించినది. బ్రిటిషురష్యను ప్రభుత్వములలో ఇప్పుడు ఇరాను ప్రభుత్వ మూమాటలు జరుపుచున్నది గాబట్టి ప్రజలు వదంతులను లెక్కజేయకూడదు. తమ ప్రభుత్వమందు విశ్వాసము కలిగియుండవలెను. టెహరానులో ఆహారపదార్థములు సమృద్ధిగా నున్నవి."

ఇరానుకు ఆంగ్లో-రష్యను సంధిషరతులు

ఈడెను మంత్రి ప్రకటన

మిత్రసన్నిహితాశయము

రాజ్యాక్రమణ కాంక్ష లేదనుట

లండను, ఆగస్టు 30:—

"విధింపవలసిన షరతు లేమిటో ఇరాను ప్రభుత్వమునకు త్వరలో తెలియును. అవి ఉపద్రవమైనవిగావు. కేవలం తాత్కాలికమైనవే. సైనిక పరిస్థితి అనుకూలించగానే మన సేనలను ఇరాను రాజ్యభాగమునుండి ఉపసంహరింతుము" అని బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథనీ ఈడెనుగారు కమెంట్రీలో ఉపన్యసించుచూ చెప్పెను. వారి ఉపన్యాసంలోని ఇతర భాగములు మరొకచోట ప్రకటింపబడినవి.) ఈ డెనుగారిట్లు చెప్పిరి:—

ఇరానులో జరుగుచుండిన వ్యవహారములు తెలియుటబట్టి, ఆ ఉపద్రవమును తొలగించవలసినదని ఇరాను ప్రభుత్వమును బ్రిటిషు ప్రభుత్వము కోరెను. టెహరానులో బ్రిటిషు మంత్రి అనేక పర్యాయములు ఆ సంగతి అక్కడి అధికారులతో చెప్పినాడు. నేనున్నూ లండనులోని ఇరానుమంత్రితో మాట్లాడినాను. ఇరానియను సామెత ఒకటి ఉన్నది. "ఓర్పు దేవునివద్దనుండి, తొందర దయ్యమువద్దనుండి వచ్చుచున్నది." అనే ఆ సామెతను నిజంగా మేము అనుసరించినాము. మేము ఎన్నిమార్లు చెప్పినా తగిన జవాబు రాలేదు. ఏవో సాకులు, సర్దుబాటు మాటలు, స్వల్పసంగతులు మాత్రమే వచ్చినవి. అనేకసలలు ఇట్లు గడచినవి. నాజీ చర్యలు తీవ్రతరమైనవి. ఈ నాజీ పొమునకు కొట్టడమే గాకుండ చంపివేయవలసియున్నదని బ్రిటనుకు, రష్యాకు గత కొద్ది వారాలలో స్పష్టమై పోయింది.

ఎన్ని మంచిమాటలు చెప్పినా, ఎంత చెడరించినా జర్మనీ భయంవల్ల కాబోలు ఇరాను ప్రభుత్వము ఈ జర్మనులను వారి దేశానికి పంపివేయలేదు. అందువల్ల, బ్రిటను, రష్యా విధిలేక చర్య తీసుకొనవలసివచ్చెను. ఇరాను ప్రభుత్వము, ఇరాను ప్రజలకు ఈ చర్యను మిత్రమండలివారు ఎందుకు తీసుకొన్నారో వారి మనస్సుకు బాగా తెలుసునని నానమ్మకం. అందువల్ల వారు చిహ్నమాత్రముగ ప్రతిఘటించిరి. ఇప్పుడు అది కూడ ఆగినది. శనివారంనాటిఉదయం నేను విదేశాంగ కార్యాలయమున నుండినప్పటికికూడా వచ్చిన కడపటి వార్తలబట్టి ప్రతిచోట ప్రజలు బ్రిటిషు సైనికులపట్ల చాలా స్నేహంగా నున్నట్లు తెలుస్తున్నది.

వాగ్దానము

గత కొద్దిదినాలలో లండను, మాస్కో, టెహరాను మధ్య మాటలు ప్రతినిధులద్వారా జరుగుచున్నవి.

సోవియటు, బ్రిటిషు ప్రభుత్వములు పరస్పరం పూర్తిగా ఒప్పుకొన్న షరతులు త్వరలో ఇరాను ప్రభుత్వమునకు తెలియును. ఆ షరతులను విధింపకతప్పదు. అవి ఉపద్రవంగా లేవు.

(2-వ పేజీచూడుడు)

అమెరికా-జపాను

సంప్రదింపు లింకా రాయబారాలుగా మారలేదు

కార్డెలుహలుగారి ప్రకటన

వాషింగటను, ఆగస్టు 30:—

"జపాను ప్రతినిధులతో చర్చలు యింకా యిష్టాగోష్ఠిగా విషయము తెలుసుకొనుటకే జరుగుచున్నవి" అని కార్డెలుహలుగారు నేడు విలేఖరులతో మాట్లాడుచు తెలిపిరి. అవి యింకా రాయబారాల స్థితికి రాలేదనిరి.

అమెరికా - జపాను రాయబారాలు ముగిసి అప్పుడే ఒడంబడిక కుదిరిందని కొన్ని విదేశ పత్రికలలో ప్రకటింపబడిన దానికి ప్రత్యుత్తరంగా యిట్లు తెలిపిరి.

జపాను ఉద్యోగి ప్రకటన

టోకియో, ఆగస్టు 30:—

అమెరికా జపానులకు ఒడంబడిక కుదిరిందని యిప్పుడప్పుడే చెప్పడానికి వీలులేదని ప్రభుతోద్యోగి యొకడు తెలిపెను.

టోకియోలో నున్న అమెరికా రాయబారిపై ప్రకటనగూర్చి తన అభిప్రాయం చెప్ప ఇష్టపడలేదు. కాని, యీరెండుదేశాలమధ్య వేరొకసారి రాయబారాలు త్రోత్తగ జరుగనేరవని మాత్రం చెప్పగలనని.

జపాను జబాబు కోరలేదు

ప్రిన్సు కోనాయి ప్రధానికి అధ్యక్షుడు రూజువెల్టుకు పంపినసందేశం, యీ రెండు దేశాలకు సంబంధించిన సమస్యలను పేర్కొనలేదనియు, మొత్తంపై పరిస్థితులగూర్చి జపానుపైఖరిని తెల్పుచున్న దేగాని అమెరికా జబాబును కోరలేదనియు డోమాయి ఏజెన్సీవార్త తెల్పుచున్నది.

డోమెయి ఏజెన్సీ అధికారరీత్యా యిట్లు తెల్పుచున్నది:—చాల సున్నితమను రాజకీయపరిస్థితులందు జపాను తనలోకాన్నది. చీనా చిక్కుతొలగించుకొనుట, దూరప్రాచ్యమునందు శాశ్వతమను శాంతినెలకొల్పుట దానిముఖ్యకర్తవ్యమయి యున్నది. నిన్నను మధ్యాహ్నము మంత్రివర్గం అసాధారణసమావేశం జరిగినపుడు, వాషింగటనులోనున్న అడ్మిరలు నొముగారు తాము రూజువెల్టు అధ్యక్షుని సందర్శించిన విషయమై పంపిన తంతివార్తలు చర్చింపబడినవి. ఈమంత్రివర్గ సమావేశంగూర్చి అధికారులెవ్వరు ఏమిచెప్పనన్నారు కోనాయి ప్రధాని, విదేశాంగమంత్రి అడ్మిరలు టాయొడాగార్లే మున్ముందు ప్రకటింతురు. ఈలోగా జపాను అమెరికా సంబంధములగూర్చి ఏమి నిర్ణయించినో తెలిసికొనుట కష్టం.

ప్రధాని సందేశం అమెరికాకు పంపేముందురోజున యుద్ధమంత్రి చక్రవర్తిగారిని చూచుటలో ఏదో అర్థముండును.



ఇంగ్లాండుకి తెల్పుచున్నారు

లండను, ఆగస్టు 30:—

అమెరికా-జపాను సంప్రదింపులగూర్చి బ్రిటిషు ప్రభుత్వంవారికి ఎప్పటికప్పుడు తెలుపబడుచున్నదని లండనులో అనుకొనుచున్నారు.

అమెరికాలోని జపానుమంత్రి నేడు అమెరికానుండి టోకియోవచ్చి వెంటనే విదేశాంగమంత్రి టాయొడాగారిని సందర్శించెను.

బెర్లిను వదంతి

టోకియో, ఆగస్టు 30:—

అమెరికా జపానులకు ఒడంబడిక కుదిరిపోయిందని బెర్లిను రేడియోలో ప్రకటింపబడినది. ఇపుడపుడే అట్లనుట కట్టి ఆధారము లేదని జపాను అధికారులనుచున్నారు. వాషింగటనులో జరుగుచున్న రాయబారాలు ఎట్లున్నవో తెలిసికొనుటకే జర్మను యిట్టి వదంతులను ప్రకటించుచున్న దనుచున్నారు.

జపానులో నున్న అమెరికా రాయబారి యీ ఆదివారం టోకియో విడిచిపోదలంచియు మానుకొనెను. ప్రస్తుత రాయబారములు పసిఫికు సముద్రంలో యుద్ధప్రమాదములు తొలగించుట కుద్దేశింపబడినవి, కనుక చాల ముఖ్యమయినవే కాని, ఎంతవరకు కొనసాగినవో చెప్ప వీలులేదని అతడు విలేఖరులకు తెలిపెను. (రాయిటరు.)

స్టాలిను ధైర్యము

రష్యా విదేశాంగ పాలిసీకి రష్యనుల ఆమోదము

జర్మనుల కేమియు నివ్వనుండుపద్ధతి

మాస్కో, ఆగస్టు 31:—

ఇరానులో జర్మనుల ఉపద్రవము ప్రారంభిమునంతనే చిదిపివేయుటకు బ్రిటెను, రష్యా ధైర్యముగా వ్యవహరించుటవలన ఇరానులో నింత త్వరగా యుద్ధము సమాప్తమయ్యెనని యిచ్చట తలపబడుచున్నది. ఈ రెండు దేశములును ధైర్యముగా చర్య గైకొనుట వలననే ఇరాను జర్మనులకు తోడ్పడుట మాని, మిత్రమండలికి సహాయము చేయ నిశ్చయించుకొనెను. రష్యావారు ధైర్యముగా ప్రవర్తించుటవలననే, జర్మనులను బాగుగా ప్రతిఘటింపగలుగుచున్నారని ఒక మధ్యవయస్సు రష్యను పౌరు డొకడు చెప్పెను. స్టాలిను గొప్ప ధైర్యశాలి. స్టాలిను చాల ధైర్యముగా ప్రవర్తించి యుండనిచో రష్యా పారిశ్రామికముగా నిట్టిస్థితికి వచ్చియుండెడిది గాదు. రష్యా క్రొత్త దేశములు సంపాదించియుండెడిదికాదు. ఈ క్రొత్త దేశము సంపాదించుట రష్యా రక్షణ కంటె అవసరమో ప్రస్తుతి పరివర్తనల వలన స్పష్టమైనది. ఉత్తరమునుండి మేము లెనిన్‌గ్రాదును రక్షింపగలిగితిమి. ఇది వరకు లెనిన్‌గ్రాదు ఫిన్‌లాండుకు 20 మైళ్లు మాత్రమేయుండెను. ఫిన్లాండులో కొంత దేశమును రష్యా వశపరుచుకొనునిచో లెనిన్‌గ్రాదును యింత బాగా రష్యా రక్షించుకొనగలిగెడిదికాదు. హాంగోనుండి రష్యా విమానములు, నావలు బాల్టికు నందలి జర్మను సరఫరానావలను ధ్వంసము చేయుచున్నవి. స్టాలిన్ పాలిసీ రష్యాను బాగుగా రక్షించినది. అని అతడు చెప్పెను.

రష్యా విదేశాంగవిధానము

యుద్ధప్రారంభము నుండియు రష్యావారు అవలంబించుచున్న దేశీయ, విదేశాంగ విధానము చాల సమంజసమైనదని స్పష్టమైనది. హెన్సు ఇంగ్లండుకుపారిపోవుట రష్యావారికి చాల అనుమానములు కలిగించెను. ఇంగ్లండు రష్యామిత్రువని జూన్ 23 తారీఖున చర్చిలు ప్రకటన చేయువరకు రష్యావారు పూర్తిగా నమ్మలేదు. స్టాలిను బ్రిటెనుతో ఒడంబడిక చేసికొని, స్లావులకు అనుకూలమగు పద్ధతిని వలంబించెను. ఈవిధానము రష్యావారికి యిష్టముగానున్నది. యుద్ధానంతరముగూడ బ్రిటెన్‌తో రష్యా సహకారము, స్లావులయెడల అభిమానము రష్యా పాలసీగా నుండగలవు.

జర్మనుల కేమియు నివ్వనిపద్ధతి

రష్యాలో నుపయోగకరమైనదేదియు జర్మనీ చేకక్కగూడదని రష్యాప్రభుత్వము వారు నిర్ణయించుకొన్నారు. చరిత్రప్రఖ్యాతమగు స్థలములు నాశమగునే, ఫాక్టరీలు నాశముచేయుచో యింతమందికిగూడుపోవునే అని చూచుచు రష్యావారూరకుండుట లేదు. ప్యారిసు నాశమగునని భయపడి ఫ్రెంచివారు దానిని జర్మనులకు కట్టబెట్టిరి. కాని రష్యాప్రభుత్వమువా రిట్టి ఆలోచనలు పెట్టుకొనుటలేదు. 8 సంవత్సరములు కష్టపడి కట్టిన నీపరు ఆనకట్టను వారు ధ్వంసము చేసినారు. ఈఆనకట్ట జర్మనుల హస్తగతమైనచో వారు లాభపడెదరని రష్యావారు దాని ధ్వంసము చేసిరి. ఈ భావమున రష్యావారు యుద్ధము చేయుచున్నారు. లెనిన్‌గ్రాదు రక్షణము రష్యా యుద్ధ చరిత్రలో చరిత్రాత్మకమై యుండగలదు. అభినందనము సుందరమైనది. దాని నెట్లు మనము పనగొట్టవచ్చును అని రష్యావారు ఆలోచింపరు. ఈమహానగరమును రక్షించుట కవసరమగు సర్వస్వ నన్నిటిని వారు గైకొనెదరు. అని రూటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు.

జనరలు నోగ్సుగారు విషీవెళ్లనుండుట

మార్సెయిల్సు చేరిరి

విషీ, ఆగస్టు 30:—

మొరాక్కో రెసిడెంటు జనరలు నోగ్సు సేనాధిపతిగాండుసేనానితో మాట్లాడినన్న (శుక్రవారం) విమానంలో మార్సెయిల్సుకు వచ్చిరని విషీవార్త తెలుపుతున్నది. జనరలు నోగ్సుగారు విషీకి వెళ్లారనికూడా తెలుపబడుచున్నది.

మస్లింలీగు నిర్ణయము

లాహోరులో యూనియనిస్టుపార్టీలో సరోసికిందరు వివరణ

సిమ్లా, ఆగస్టు 31:—

లాహోరులో సెప్టెంబరు 3వ తేదీన యూనియనిస్టుపార్టీ మీటింగు జరుగునని కు అందు సరోసికిందరు హాయతుఖానుగారు ముస్లిం లీగువారిచేసిన నిర్ణయములను సరించియు, తాము టోరీయుణ సంఘమునుండి రాజీనామాయీయ నిర్ణయించుకొన్న విషయమును సరించియు వివరించెదరని తెలియుచున్నది. (ఆ. ప్రె.)

యం. లావాలుస్థితి

విషమముగా నున్నట్లు రోము రేడియో దెల్పుట

పరస్పరవిరుద్ధవార్తలు

లండన్, ఆగస్టు 30:—

యం. లావాలుగారి దేహస్థితిగూర్చి విరుద్ధవార్తలు తెలియవస్తున్నవి. విషీనుండిఅందిన వార్తలలో ఆరోగ్యస్థితిగూర్చి సంతృప్తికరమైన దెలుపబడుచున్నది. రోము రేడియోలో వార్తలు మాత్రం లావాలుస్థితి విషమముగాను అసంతృప్తికరముగాను నున్నట్లు దెలుపుచున్నవి. దేహంలో నొప్పితోటా యుండే దానిబట్టి లావాలు ఒకవైపు నుండి మారోవైపుకు తిరిగేందుకు కూడా వీలులేకున్నదనిన్నీ కొన్నిదినాల్లో ఆతనిస్థితి అపాయకరం కావచ్చునని రోము నుండి ఒకవార్త దెలుపుచున్నది.

అనాక్రమిత ప్రాంతమునుండి యం. లావాలు కుటుంబవైద్యుడు వర్సెయిల్సుకు వచ్చినట్లు జర్మను వార్తాసంఘం దెలుపుతున్నది.

యక్సురేపరీక్ష

సంతృప్తికరముగా నుండుట

విషీ, ఆగస్టు 30:—

మొదటి పర్యాయముగా కొందరు అధికారులతో మాట్లాడుటానికి యం. లావాలుగారికి అనుమతి యివ్వబడెనని విషీ వార్తాసంఘం దెలుపుతున్నది. వర్సెయిల్సు ఆసుపత్రిలో యం. లావాలుగారిని ప్యారిసులోని విషీ ప్రభుత్వప్రతినిధి యగు యం. డి. బ్రినాన్‌గారు చూచారు. ఆడ్మిరలు డార్లను కార్యదర్శి యం. బి. మెనిన్ గారుకూడా లావాలుగారిని దర్శించారు. ఎక్సురేపరీక్ష సంతృప్తికరంగా నుండెననియు, రొమ్ములో నీ గాయాలు కొంతవరకు నయమగుచున్నవనియు వైద్యుల ప్రకటన దెలిపెను.

యం. యం. డీట్‌గారి ఆరోగ్యస్థితి కూడా సుముఖం దొల్పుచున్నట్లు అదే ప్రకటన దెలిపెను.

దేహస్థితి కొంతనయముగా నుండుట

విషీ, ఆగస్టు 30:—

యం. లావాలు దేహస్థితి ఈవారశనివారం ఉదయం కొంతనయముగా నున్నదని ప్రకటింపబడెను. నిన్నరాత్రి లావాలుస్థితి ఆరాటం లేక శాంతముగానుండెను. యం. యం. డీట్‌గారి స్థితికూడా బాగానేయనుటున్నది కాని వారిని దర్శించుటకు ఎవరికీ అనుమతి యివ్వలేదు.

వీరిద్దరిని రుపాకితో కాల్చి ఘాతుక కృత్యం చేసిన పాల్ కాలెట్ కేసు విచారణ యింకా సాగుతున్నది. ఇంకా తీర్పు కాలేదు.

జర్మను రాయబారి లావాలును చూచుట

విషీ, ఆగస్టు 30:—

లావాలుస్థితి యివాళ ఉదయం నయంగానే ఉంటున్నది. జర్మన్ రాయబారి అబెట్జుగారును ఆతనిభార్యయు ఆసుపత్రిలో లావాలుగారిని చూచారు.

లావాలుగారి దేహంలో నొకతోటా యింకా యున్నప్పటికి ప్రమాదకరమగు స్థలంలో లేదనిన్నీ ఆతని దేహస్థితి అభివృద్ధిగాంచుచున్నదనిన్నీ విషీవార్త దెలుపుతున్నది.

ఆతనికి యింకా జ్వరంమాత్రం ఉంటున్నది ఇక వేరేదోషాలు కలుగకుండే యెడల ఆతని దేహస్థితిగూర్చి యిప్పటికి భయంలేదని తెలుపబడెను.

డీట్‌గారి ఆరోగ్యస్థితిమాత్రం కొంత భయము కలుగజేస్తున్నట్లు లయన్సు రేడియో దెలిపినది.

శత్రువిమానాల నష్టం

వెయ్యింటికిపైగా

మనఓడల ఫిరంగులచే కూల్చబడెను

లండన్, ఆగస్టు 30:—

యుద్ధం ప్రారంభంనుండి ఆగస్టు 1 వ తేదీ వరకు మన ఓడల ఫిరంగులు వెయ్యింటికి పైగా జర్మను ఇటాలియను విమానాలను కూల్చినట్లు వైమానికశాఖ ప్రకటన దెలుపుచున్నది. 537 శత్రువిమానాలు సముద్రంలో కూల్చబడెను. 581 విమానాలు ధ్వంసం చేయబడెను.

బ్రిటను వైమానములు

లండన్, ఆగస్టు 31:—

నిన్నరాత్రి యీ దేశముపై శత్రు విమానములు కొలదిమాత్రము వచ్చెను. వైరృతి తీరాన ఒకటోటబాంబులు పడుటచేత కొద్దిమాత్రము నష్టము గల్గెను. చాలా కొద్దిమందికి గాయములు తగిలెను.

బ్రిటిషు విమానదాడి

బ్రిటిషు బాంబరు విమానములు నిన్న శనివారంరాత్రి చెరుబోర్గు రేవులపై దాడి సల్పెను.

రష్యాకు ఇరానుద్వారా సప్లయిలు

ప్రధానమైన సంధిషరతు

దేశస్వాతంత్ర్యం ధ్రువపరుపబడును

జర్మనులు దేశమునుండి వెళ్లిపోనలెను

సిమ్లా, ఆగస్టు 31:—

ఇరానునుండా రష్యాకు గావలసిన సప్లయిలను, యుద్ధసామగ్రిని రవాణాచేయుటకు ఇరానియను ప్రభుత్వము వసతిచేయవలెను. అనే యంశముమీదనే ఇరాను సంధిషరతులు ఆధారపడియుండునని యిక్కడ తెలియుచున్నది.

ఇందుకు ప్రత్యామ్నాయముగ మిత్రమండలి ప్రభుత్వము నూనెసరఫరాల కీయవలసిన డబ్బు నిచ్చుచుండును. ఇరానుకు గావలసిన ఆహారపదార్థములను, వస్త్రములను, యితర అవసరములను గూడ వారు సప్లయిచేసెదరు. యుద్ధపరిస్థితులుమారి అవసరము లేదనగానే వారు ఇరానియను దేశమునుండి తమ సైన్యములను మరలించెదరు.

సిమ్లా, ఆగస్టు 31:—

ఇరానుకు మిత్రమండలివారు తెలిపిన షరతులద్వారా ఉత్తర ఇరాను, దక్షిణఇరానులలోని కొన్నిప్రాంతములనుండి ఇరాను సైనికులు వెళ్లిపోవలసివచ్చునని యు, ఈ ప్రాంతములు సోవియట్, బ్రిటిష్ సైనికులచే నాక్రమింపబడునని యు తెలియుచున్నది.

ఇతర షరతులు ఈ క్రిందివిధముగానుండవచ్చునని తెలియుచున్నది:—

ఇరాను స్వాతంత్ర్యము భంగముచేయునుద్దేశ్యము బ్రిటను రష్యావారలకు లేదనుమాట ధ్రువపరుపబడును. ఇప్పుడు గైకొనబడుచున్న చర్యలు ఇరానుపై గాదనియు, దేశములో గొప్ప ఉద్యోగములందున్న జర్మనుల ఉపద్రవమును తొలగించుటకు మాత్రమే యనియు ధ్రువపరుపబడెను.

ఇరానుప్రభుత్వ మిప్పుడుతోడ్పడ సిద్ధముగా నున్నచో యుద్ధము జరుగవలసిన అవసరము లేదని తెలుపబడవచ్చును. జర్మను రాయబారవర్గమునందు సభ్యులుగా నున్నవారు కొద్దిమంది టెక్నిషియనులు తప్ప తక్కిన జర్మనులందరు ఒకవారములోగా దేశమునుండి వెళ్లిపోవలసి వచ్చును. అటుతరువాత దేశములోనికి జర్మనులెవ్వరు రానివ్వబడరు.

ఇరానునుండి జర్మనులు ఈ దేశములకు మాత్రమే పంపబడలెను. ఈ దేశములకు పంపబడరాదు అనిబ్రిటెను రష్యాలు కోరవచ్చునని తెలియుచున్నది.

టర్కీలో జర్మను రాయబారి

జర్మనీకి పిలిపింపబడెనని మాస్కో రేడియో దెలుపుట

లండన్, ఆగస్టు 30:—

టర్కీలోని జర్మని రాయబారి వాన్ పేపన్‌గారు తాను త్వరలో జర్మనీకి బోవుచున్నట్లును, హిట్లరును చూడబోవుచున్నట్లును దెలిపెనని అంకారానుండి యొకవార్త అందినది.

కాని వాన్ పేపన్‌గారు జర్మనీకిపెంటనే పిలిపింపబడిరని మాస్కో రేడియోకు అంకారానుండి తెలిసిన వార్త దెలుపుచున్నది.

వాన్ పేపన్‌గారు తన భార్యతో సహా సంగళవారంనాడు బయల్దేరెదరని స్వతంత్ర ఫ్రెంచివార్తాసంఘానికి ఇస్తాంబులునుండి సమాచారం తెలిసెను. టర్కీ జర్మనీ సంబంధాలందు త్వరలో ముఖ్యమగు ఆర్థికవ్యవహారాలు జరుగునని యు, తత్ఫలితంగా ఇస్తాన్‌బుల్ నుండి బల్గేరియాలో వార్సా రేవులమధ్య ఓడలరాకపోకల సర్వీసు త్వరలో జర్మనులు ప్రారంభింపనున్నారని యు వార్త దెలుపబడుచున్నది.

పేపన్‌గారు సెప్టెంబరు 2 వ తేదీని వెళ్తారు

అంకారా, ఆగస్టు 30:—

వాన్ పేపన్‌గారు సెప్టెంబరు 2 వ తేదీని బయల్దేరుదురని యెంచబడుచున్నది. వారికి బరులుగా యిక్కడ వేరే రాయబారి, నియమింపబడుననే నమ్మకం వ్యాపిస్తున్నది.

రూజవెల్టు-చర్చిల్ సమావేశపు ఫిలిం

స్వీడనులోని నిషేధింపబడెను

లండన్, ఆగస్టు 30:—

స్వీడనుతటస్థదేశమునగానుండికారణంతో రూజవెల్టు-చర్చిలు సమావేశపు ఫిలిం ప్లాక్ హోము సినిమాలన్నిటిలో నిషేధింపబడెనని స్వతంత్రఫ్రెంచి వార్తాసంఘానికి స్టాక్‌హోం విలేఖరి వార్త దెలిపెను.

నూనె ప్రాంతములనుండి ఇరాను సైనికులు వెళ్లుచుండుట

బ్రిటను-ఇరాను ఒడంబడిక ఫలితము

సిమ్లా, ఆగస్టు 31:—

ఒక ప్రభుత్వ ప్రకటన యిట్లున్నది:—

బహుకొద్దిమంది ఇరానుసైనికులు కర్మానుషాలో ఇరాను పతాక క్రిందనుండుట కంగీకరింపబడినది. బ్రిటిష్‌వారిని, ఇరాను సేనాపతులకును జరిగిన ఒడంబడిక ద్వారా ఇరాను సైనికులందరును నూనె ప్రాంతములనుండి వెళ్లిపోవుచున్నారు.

బ్రిటిషువారి వశమైన ఇరాను సైనికులకు తగిన బట్టలుగాని, పాదరక్షలుగాని లేకుండెను. కొంతమంది సైనికులు ధైర్యముతో పోరాడినను, చాలకాలము ప్రతిఘటించుయిన్న బహుసంఖ్యాకులకు లేకుండెను. మన సైనికులకు తోడ్పడెదమని వారు చెప్పిరి. మనయెడల వారు మిత్రభావము ప్రకటించిరి.

పదాతిదళములకు తోడ్పడుటకును, ఇరాను విమానదళమును ధ్వంసము చేయుటకును, కరపత్రములుపడవేయుటకునుమాత్రమే బ్రిటిష్ విమానములు పనిచేసెను. సైనికరక్షణలేని పట్టణములు బాంబుచేయబడెనని అక్షరాజ్యములవారు చేసిన ఆరోపణలకు ఆధారమేమియు లేదు.

రష్యా పురోగామి సేనలు కాస్పియను సముద్రతీరముననున్న పహలేవీ, చాలసుఅను ప్రదేశములను ఆక్రమించెననియు, ఆగస్టు 29 తారీఖున టాబ్రిజ్ వైపుగా ముందుకు వెళ్లుచుండెననియు నమ్మబడుచున్నది

బ్రిటిషు సేనలు ముందుకుపోవుట

బ్రిటిష్, భారతసేనలు ఇరానులో నింకను ముందుకుపోవని సైనికాధికారి యొకడు చెప్పెను.

ఇరానులో జయము సాధించినందుకు సర్వసేనాధిపతి సర్ ఆర్చిబాల్డు హాల్‌గారు జనరల్ క్విన్నన్‌గారికి అభినందన తంతి వార్త పంపియున్నాడు.

ఆగస్టు 28 తారీఖున జనరల్ క్విన్నన్‌గారు పెయిటకో కనుమకును, షాబాదుకును వెళ్లి మరునాడు ఉదయమున ఇరానుకు తిరిగివచ్చెను. ఇందువలన రెండు దేశములకు రాకపోకలు యెంత త్వరగా జరుగుచున్నవో తెలియనగును.

కెర్మాన్ ప్రాంతమున నంతయు శాంతముగా నున్నది. కాని యిచ్చట బియ్యము, కాయధాన్యములు, చక్కెర తక్కువగా నున్నవి.

ఇరానులో మనకాన్సల్ జనరలుకు మకామగుబుసైనులో శాంతముగా నున్నది. ఇది పర్షియన్ గల్ఫులో నున్నది. ఇచ్చటినుండి బ్రిటిషువారిని యితర ప్రదేశములకు పంపవలసిన అవసరములేదు.

ఇరానుకు ఇండియానుండి ఆహారము

ఇరానుకు యెంత ఆహారము కావలెనో తెలియగానే కావలసినదాని నంతటిని పంపుటకు భారతదేశము యేర్పాటులు చేయుచున్నది. ఇరానుకు ఆహారపదార్థములను పంపుట చాలముఖ్యమని రష్యావారు, బ్రిటిషువారు గూడ గ్రహించుచున్నారు. యుద్ధనిబంధనల ననుసరించి బ్రిటిష్‌వారు ఆక్రమిత ప్రాంతములో పోలీసులను విడుదలచేసిరి. వీరుతమ పనులను యథాప్రకారము చేయుచున్నారు.

డిఫెన్సు కౌన్సిలు

ముస్లిము ప్రాతినిధ్యము తగ్గుటకు లీగే కారణము

సియ్యాలో అభిప్రాయం

(మా ప్రత్యేకవిలేఖరి)

సిమ్లా, ఆగస్టు 30:—

ఇంతవరకు నిజిందరు హాయతుఖానుగారి నుండి గాని, ఇతరులవద్దనుండి గాని డిఫెన్సు కౌన్సిలు సభ్యత్వం రాజీనామా సిమ్లా అధికారులకు అందలేదు. ఇంకా ఆ లేఖలను ఎట్లా వ్రాయాలో అను విషయమున వారాలోచించుకొనుచున్నారేమో! ఈలోగా వారిస్థానే ఎవరిని నియమించాలను విషయమున ఇండియా మంత్రితో సంప్రదింపులు జరుగుచున్నవి. రాష్ట్ర ప్రభుత్వములకు ప్రాతినిధ్య మిచ్చునట్లుగ క్రొత్తవారిని ఎంచుటా లేక యితరు లెవరైనా సరేయని క్రొత్తవారిని నియమించుటా యని ఆలోచించుచున్నారు.

ముస్లిము ప్రధాన మంత్రులు రాజీనామా నిచ్చినందున ఏర్పడిన ఖాళీలు యితర అల్పసంఖ్యా వర్గములను శిక్కులు తదితర వర్గములకు ప్రాతినిధ్య మొసంగుచు నింపదలంచిరనుకోవచ్చును. ఇటువారి నవాబుగారి స్థానే ఘూస్వాములు సంఘం ప్రతినిధి నొకరిని నియమింతురు. అట్లే ప్రీమంత్రి నవాబుగారి స్థానే యింకో స్త్రీని నియమించుదురు. అందువల్ల డిఫెన్సు కౌన్సిలులో ముస్లిము సభ్యులసంఖ్య తగ్గిపోయినచో దానికి కారణం ముస్లిములీగు చర్యయే యని స్పష్టము చేయబడును.

జర్మనులవార్తాప్రచారము

రష్యనుకంఠము అడ్డుతగులుచుండుట

డా॥ గోబెల్సుశాఖకు ఆదుర్దాకలుగుట

లండన్, ఆగస్టు 30:—

జర్మనీవారు రేడియోలో వార్తలు చెప్పుచుండగా, ఒక రష్యను కంఠము అడ్డుతగులుచున్నది. ఈకంఠము ప్రజలకు వినబడకుండ చేయుటకు జర్మనీ వార్తాప్రచారశాఖవారెన్నిపాట్లోపడిరి. కాని అది ఆగలేదు. ఈకంఠమును జర్మను ప్రచారశాఖవారు సరుకుగొనకుండిరి. కాని దానిని అలక్ష్యముతో జూచుకాలము యిప్పుడు దాటిపోయినది. ఇందు విషయమై డా॥ గోబెల్సుగారు మానము విడిచి ప్రజలకు చెప్పుచు, జర్మన్‌లు ఇందు విషయమై యెక్కువగా తెలిసికొనకుండనుండుటయే మంచిదని చెప్పెను. ఇందువిషయమై డా॥ గోబెల్సు వ్రాసిన ఒకవ్యాసమును జర్మన్ రేడియో ఉల్లేఖించెను. ఆయన యిట్లు వ్రాసెను:—"మన రేడియోవార్తలు చెప్పుచుండగా నందు అడ్డుతగులు కంఠమును అసంఖ్యాకులగు జర్మన్‌లు వినుచుండిరి. జర్మన్ ప్రభుత్వము యిందు విషయమై యెందుకు మౌనము దాల్చినదాయని ప్రజలు ఆశ్చర్యపడుచుండిరి. శత్రువు యెక్కడినుండి ఈ అంతరాయము కలిగించుచున్నాడా యను విషయము కనుగొనువరకు నేను ప్రజలకు చెప్పవీలులేకపోయెను. ప్రభుత్వము మీకు చెప్పలేని విషయములు అనేకములు కలవు. మనము ఒక్క స్థిరంగులతోమాత్రమేగాక, వార్తలలోగూడ మనము యుద్ధము చేయుచున్నామని జర్మనులు గ్రహింపదగును. కొన్ని సమయములలో అసలువార్తలే తెలుపకుండుట మంచిదని దీని అర్థము. టాలిన్ పట్టుకొన్నట్లు ప్రకటించినప్పుడు ఈ కంఠము చాలసార్లు అడ్డు తగిలెను. 'మేము తిరిగివత్తుము' అని ఆ కంఠము చెప్పెను.

బ్రిటిషు యుద్ధమంత్రివర్గం

సామ్రాజ్య రాజకీయవేత్తలను చేర్చుకొనుట లేదు

సిడ్నీ, ఆగస్టు 30:—

గత ఏప్రిలుమాసమున కామన్సు సభలో ప్రశ్నకు బదులు తెలుపుతూ బ్రిటిషు యుద్ధమంత్రి వర్గంలో సామ్రాజ్యదేశాల రాజకీయవేత్తలకు స్థానము మొసగుట గూర్చి అంగీకారం సూచించ లేదని చర్చిలుగారు ఆస్ట్రేలియా ప్రతినిధుల సభాధ్యక్షుడగు యస్. యం. ఫెల్‌స్టీన్‌గారికి తంతిమూలమున తెలిపారు. ఇంగ్లాండు సామ్రాజ్యదేశాల రాజకీయవేత్తలు ఎప్పుడైనా వచ్చినయెడల యుద్ధసంఘ కార్యాల విషయమై వారిసలహాలను పొందటానికి బ్రిటిషు ప్రభుత్వము సర్వసిద్ధమనికూడా చర్చిలుగారు తెలిపారు.

ఇరాను-ఈడెను మంత్రిప్రకటన

(1 వ పేజీ తిరువాయి)

అవి తాత్కాలికమైనవని వేరే చెప్పనక్కర లేదు. కాని ఇంతలో మన సామాన్యప్రజలకిని నేను స్పష్టం చేస్తున్నాను. ఇరానులో మేమేమీ రాజ్యభాగం కావాలని కోరుట లేదు. ఇప్పుడు మనసేవలు ఆక్రమించిన ప్రాంతములలో ఏభాగమును మనరాజ్యంలో చేర్చుకొను ఉద్దేశము లేదు. మన రష్యను మిత్రులకు కూడ అలాంటి ఉద్దేశం లేదు. ఇరాను రాజకీయ స్వాతంత్ర్యమును రాజ్య స్వత్వమును గౌరవించుట తమ నిశ్చయమైనట్లు బ్రిటిషుప్రభుత్వము సోవియటు ప్రభుత్వము అనేకమార్లు తెలిపియున్నవి. ఆవాగ్దానమును మన మిత్రదేశమైన టర్కీప్రభుత్వము నడ ఇరానుకు చుట్టు ప్రక్కల రాజ్యాలకు కూడా ఇచ్చియున్నాము. ఆ వాగ్దానము నిలనియే యున్నది. సైనికపరిస్థితులు అనుకూలంగానే, మనసేనలు ఇరాను రాజ్యభాగమునుండి ఉపసంహరింతును.

సహకారము - ఆక్రమణకాదు

గత కొద్దివారాలుగా జరిపిన తగాదా సంఘటనలకల్ల మిత్రమండలివారికిని, ఇరానుకు మరింత సన్నిహిత మైత్రి కుదురునని నేను ఆశిస్తున్నాను. బలిష్టమైన స్వతంత్రమైన ఇరాను మధ్యప్రాచ్య స్థిరత్వమునకు అత్యవసరమని మాకు తెలుసును. ఇరాను భూములను సంపదను గాని మేము కాంక్షించుట లేదు. ఇరానులో మాలక్ష్యము మిత్రుల సహకారము. శత్రువులు జరుపు ఆక్రమణ కాదు. మన సేవలకును, ఇరాను ప్రజలకును ఆహారం సంపబడును. ఇరాను ప్రజలస్థితిని సౌకర్యమైనదగుటకు మాకు సాధ్యమైనదంతా చేస్తాము. మున్ముందు మనము కలిసి పనిచేయగలమని ఆశింతును గాక" అని ఈడెనుగారు చెప్పిరి.

కావలెను

నెలకు రు. 895 సంపాదించుకొనండి

ఆసలైన అమెరికను కొత్తబంగారం ఏజన్సీ తీసుకొని మీరు నెలకు 895 రూపాయలు సంపాదించుకోగలుగుతారు. ఈ బంగారంతో గీటురాయిమీద గీస్తే అసలు బంగారం వంటి గీతే పడుతుంది. అసలు బంగారాన్ని లాగే దీనిని సాగగొట్టవచ్చు, కరిగించవచ్చు, దీనితో చేసిన అన్నిరకాల ఆభరణాలూ మా స్టాకులో వున్నాయి. మీరు ఏజన్సీ కోసం వెంటనే వ్రాయండి, తయ్యారైవున్న ఆభరణాల బృహత్ సూచీ, 6 తు॥ కొత్త బంగారం, రెండు ఫౌన్సీగాజులూ, ఒక బొంబాయి ఫాషన్ పుంగరం, వక క్రొత్త డిజయిన్ తమ్మంట్ల జత, వక గుండీల జత నమూనాగా పంపిస్తాము. మంచి అనుభవంగల ఏజంట్లకు అన్నివిధములైన సదుపాయములూ చేయబడుతాయి. (2—

AMERICAN TRADING CO., (A.P.) JULLUNDUR CITY. (N. W. R.)

రక్తము శుభ్రముగా నున్నకొలది

ముఖవికాసము
అంత కళకళ
లాడుచుండును

బ్లడ్-విటా

ఒక ఆదర్శమైనట్టిటానిక్ రక్తము శుభ్రపర్చును

ఇది ఇండియాప్రభుత్వము బెంగాల్ ప్రభుత్వము వారి రసాయనికశాలలలో, శారీరశాస్త్రరీత్యా, రసాయనిక శాస్త్రరీత్యాను పరీక్షింపబడినది.

అధ్యక్ష మధురబాబు
మెడికల్ రీసర్చి లేబొరేటరీ
పి 23, సెంట్రల్ అవెన్యూ, కలకత్తా.

మద్రాసు రాజధానికి, హైదరాబాదు, మైసూరు, తిరువాన్‌కూరు, కొచ్చిన్, పుదుక్కోట సంస్థానములకు:
సోల్ రిప్రజెంటేటివులు.

కె. రాంసన్ అండ్ కో., (1916) మద్రాసు.
పోస్టుబాక్సు, నెం. 535, మద్రాసు.

ఏజంట్లు కావలెను: సోల్ డిస్ట్రిబ్యూటర్లకు వ్రాసుకొనుడు:
సౌత్ యిండియా కార్పొరేషన్ (మద్రాస్) లిమిటెడ్.
80, శెంబుదాస్ స్ట్రీట్, మద్రాసు.
స్టాకిస్టులు:—మెసర్సు అప్పూ అండ్ కో.
మెసర్సు విల్ ఫ్రెడ్ పెరైరా, లిమిటెడ్.

బిళ్లలు చేయు యంత్రము



క్రొత్త పరిశోధన. చాలకాలం పనిచేయును. పోలీసు చేయబడి అందముగానుండును. అచ్చ ఇత్తడితో చేయబడి 22 తులములు తూగును. హెల్డులో అమర్చబడిన ఉక్కు కడ్డీకి గీతలుకోయుటచేత మీరు కోరినంతబరువు గల పలురకముల బిళ్లలను తయారుచేయుటకు వీలుగానుండును. పిల్లవాడు సైతము దీనితో గంటకు 600-700 బిళ్లలు తయారుచేయగల్గును.

ఈ ప్రకటనలో పేర్కొన్న ప్రకారం తగినయిండెంటు జబ్బు స్వారంటీ వ్రాసి యివ్వబడును

ఈ యంత్రమును వ్యాపింపజేయుటకు గానుచౌకగా ఒక్కొక్కటి రు 6-8-0 లకు అమ్మబడుచున్నది.(పోస్టేజి అణా 9/-అధికముం

ప్రస్తుతము యేజన్సీలను నియమించు ఉద్దేశ్యములేదు. నాల్గు మిత్రులు ఒక్కటూరి ఆర్డరు ఇచ్చువారికి ఒక్కమిషిన్ ఉచితము. ఇతర లక్షణములేమియు లేదు. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

THE TABLETS MACHINE WORKS No. 214
Kayasthan Road, Cawnpore. U. P.

ఘుమ్మంమెట్టు దోపిడి విచారణ

వర్తకులు ఉపసంఘం నియమించుట

బీదలకు ప్రత్యేకడిపోను స్థాపించిరి

(స్వకీయవిలేఖరి)

ఘుమ్మంమెట్టు, ఆగస్టు 30:—

దోపిడిజరిగిన తెల్లవారి వరంగల్ జిల్లా కలెక్టరుగారు వచ్చి, కొంతమంది పెద్దమనుష్యులను పిలిపించి వృత్తాంతమంతా విచారించారు.

వర్తకసంఘానికి చాలామంది వర్తకులు (దోపిడిలో సొమ్ముపోయినవారు) విజ్ఞప్తులు పంపుకొన్నట్టున్నూ, దానిపై సంఘంవారు, చాలామంది దుకాణాలవారిసద్దు వాబ్బాలాలు పుచ్చుకున్నట్టున్నూ తెలుస్తున్నది. వీటన్నిటిని పరిశీలిస్తూ ఒక నివేదిక తయారుచేసి కార్యనిర్వాహకసంఘానికి సమర్పించటానికి వర్తకసంఘంవారు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

నిజాం రాష్ట్రపు సాహుకార్ల సంఘం కార్యదర్శి శ్రీ లక్ష్మీనివాస్ గనేర్వాల్‌గారు నిన్న (27-8-41) మధ్యాహ్నం గం 3 లకు హైదరాబాదునుంచి విచ్చేశారు. దోపిడి జరిగినచోట్లన్నీ తిరిగిచూచారు. చాలామంది సొమ్ము పోగొట్టుకున్నవారిదగ్గర, ఇతరవర్తక ప్రముఖులనద్దగ్గ వాబ్బాలాలు తీసుకున్నారు. స్థానికాధికారుల నందరినీ కలిసివిచారించినారు.

ఈ సాయంత్రం 6-15 గంటలకు వరంగల్ నుంచి సుబేదారుగారు విచ్చేసినారు. ఈ దోపిడి విచారణకే వచ్చినట్లు తెలుస్తున్నది. వర్తకులంతా వీరి దర్శనానికి వెళ్లినారు.

స్థానికవర్తకులుతో కలిసి పేదల సహాయార్థం రు 1 కి అరువేర్లు బియ్యం తొమ్మిది సీర్ల చొప్పున అమ్మేటందుకు ఒక డిపోను తెరవనారు. కాని అల్లరియాక గోలపడలేక ఈ డిపోను తాలూకా ఆఫీసులోనే ఏర్పరచేటట్లు తహసీల్‌దారుగారితో సంప్రతించి నిర్ణయించుకున్నారు. ఆ ప్రకారం మొన్నటి నుంచి తాలూకా ఆఫీసులో బియ్యం, జొన్నలు అమ్ముతున్నారు. ఇందువల్ల కోజు 1 కి రు 125/-లు నష్టం కల్గుతున్నట్టూ అది వర్తకులు సందాలు వేసుకొని భరిస్తున్నట్టు, 15 రోజులు పరీక్షార్థం ఈడిపో నడిపేటట్లు తెలుస్తుంది.

తమాషా—ఖులాసా!

❖ భావ సంచారి ❖

అవిఘ్నమస్తు

శ్రీరస్తు, శుభమస్తు, నిత్యవిజయోస్తు,

"ఆరంభింపరు. నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై యారంభించి పరిత్యజింతురు విఘ్నాయత్నులై మధ్యములు, ధీరులు విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై, ప్రారబ్ధార్థము లుజ్జగింపరుసుమీ ప్రజ్ఞానిధులు గావునన్."

విఘ్నములు సంభవించునేమో అనేభయం చేత పనిని ఆరంభింపనివాళ్లు నీచులు. పనిని ఆరంభించి విఘ్నములు వచ్చినప్పుడు ఆ పనిని విడిచిపెట్టేవాళ్లు మధ్యరకంవాళ్లు. ధీరులైనవారుమాత్రం ఎన్ని పర్యాయములైటువంటి విఘ్నాలు సంభవించినా పట్టిన కార్యమును విడిచిపెట్టరు."

భర్తృహరి వ్రాసిన సుభాషితం అంతటిలో మాప్రకాశరావుకు యీ పద్యమంటే చాలా యిష్టం. మాట్లాడితే యీపద్యం చదివేవాడు. మొన్న నొక నాటకానికి సేమిద్దరం వెళ్లితే రాత్రి 9 గంటలకు ప్రారంభించవలసిన ఆట తొమ్మిదిన్నరగంటలకుకూడా ప్రారంభించనేలేదు. కారణ మేమంటే ఆది కంట్రాక్టు నాటకం. స్త్రీవేషం, అనగా కథానాయికపాత్ర వహించవలసిన స్త్రీపాత్రధారుడే నాటకానికి మూలాధారుడు. అతడు రాత్రి 7 గంటలరైలుకు తప్పకుండా వస్తానని చేరం ఒప్పుకొని, గూడ్సుపైకం, రైలు ఖర్చులతో సహా, ముందుగానే పుచ్చుకొన్నాడు. చిత్రవాడికు రాత్రి 8 గంటలకు రావలసిన మెయిలుబండి ఆరోజున గంటన్నర ఆలస్యంగా వస్తుందని స్టేషను మాస్టరుగారు చెప్పారు. నాటకంకంట్రాక్టరు మాత్రం ఏం చేస్తాడు? ఫిమేలు పాత్రధారి ఎక్కవచ్చే మేలు బండికోసం ఎదురు చూస్తున్నాడు. నాటకంహాలులోని వాళ్లందరూ తెర ఎప్పుడు పైకి లేస్తుందా అని ఎదురుచూస్తున్నారు. రైలుస్టేషనులో జనం టికెట్లు కొనుక్కుని కూర్చున్నట్లుగా నాటకంహాలులోవాళ్లుకూడా టికెట్లు కొనుక్కొని కూర్చున్నారు. కంట్రాక్టరు మాత్రం లేనిపోని యిక్కట్లు కొనితెచ్చుకొని కూర్చున్నాడు. హాలులో ఉండే చిల్లరజనం ఆల్కాజనం అల్లరిచెయ్యడం యీలలువెయ్యడం ప్రారంభించారు.

"ఈ అల్లరి ప్రారంభించిన వాళ్ళందరూ నీచులంటావా? కాదంటావా?" అని నా ప్రక్కనున్న ప్రకాశరావును అడిగాను. ప్రకాశరావు వెంటనే ప్రకాశంగా యిట్లాఅన్నాడు. "మంచివాళ్ళకూ నీచులకూ తేడా కనిపెట్టవలెనంటే ఒక్కటే సూత్రం గ్రహించాలి. ఆరంభించని వాళ్లు నీచులు. ఆరంభించినవాళ్లు నీచులు కారు. ఇంతవరకూ నాటకం ఆరంభించనివాళ్లే నిజంగా నీచులు. సంకల్పించుకున్న ప్రకారంగా నాటకం ప్రారంభించనివాళ్ళు నీచులని లోకానికి ఋజువు చెయ్యడానికి పూనుకొని యీయిలలు ప్రారంభించిన జనులే సుజనులు. ఆట ఆరంభించని యీనటులు నటులుకారు. అనటులు; వెనటులు. అందుకనే భర్తృహరి "ఆరంభింపరు నీచమానవులు" అని ఘోషించాడు.

మాప్రకాశరావు చెప్పిన మాటల్లో అర్థం వుంది. అల్లరిచేసిన జనాన్ని నిందించ వలసిన అగత్యం లేనే లేదు. నాటకం ప్రదర్శిస్తామని బూటకంచేసే నటులనీ, కంట్రాక్టరులనీ యీతప్పుఅంతా అందుకనే నాటక సమాజాలు, నాటకశాలలు, నాటక ప్రదర్శనాలు క్రమేణ అంతరించిపోయినాయి ఆంధ్రదేశంలో. అసలు ఆంధ్రులలోగాని, ఆంధ్రదేశంలోగాని ఏకంపెనీప్రారంభించినా అది చివరివరకు కొనసాగడనే మాట రూఢిగా ఋజువుకన్పిస్తోంది. నాటకకంపెనీ అయినా సరే, ఆంధ్రాఫిల్ము స్టూడియో అయినా సరే, చక్కనిచక్కెర ఫ్యాక్టరీ స్థాపించినా సరే, బట్టల మిల్లుపెట్టినా సరే, గోనెల మిల్లుపెట్టినా సరే, కాగితాల ఫ్యాక్టరీ పెట్టినా సరే, దానికి ఏదో అరిష్టం తగులుతూనే ఉంటోంది. ఆంధ్రులు సాగించిన ఉద్యమాలకు అన్నీ విఘ్నాలే అని దుర్గశాపంపెట్టిందని, మాప్రకాశరావు అంటాడు. ఆ మాటనిజమే కావచ్చు. విఘ్నేశ్వరునిపెళ్లికి అన్నీ విఘ్నాలే అన్నట్లుగా అవుతున్నాయి మన ఉద్యమాలు మన ఆంధ్రోద్యమం ఎట్లా ఉన్నదో, ఆంధ్రదేశంలో ఏ ఉద్యమమైనా అట్లాగే ఉంటోంది. ఆంధ్రజాతీయకళాశాలలన్నీ ఎట్లాఉన్నాయి? సమ్మక్కభాశాలలుగా, జాతీయ విద్యాసమ్మేళనాలుగా ఉన్నాయి. ప్రభుత్వ నిమ్కములు స్వీకరించి జాతియోద్యమరంగంలోనుంచిపక్కకు మళ్లించాయి.

ఆంధ్రరాష్ట్రం సంగతి చూడరాదూ. మనదేశానికి సైమనుకమిటీ వచ్చినప్పుడు, "ఆంధ్రరాష్ట్రం కావలెనా? కావలిస్తే చెప్పండి యిస్తాం." అన్నారు. ఆ మాటకు బదులు చెప్పినవాడు లేడు. అమ్మయినా అడిగితేనేగాని అన్నం పెట్టరు. పీటవేసికూర్చుని అడిగినప్పుడు అల్లుళ్ళవలె బెట్టుచేసి, మాట్లాడకుండా మూతిముడుచుకొని కూర్చున్నాం—ఎందుచేతనయ్యా అంటే,—సైమనుకమిటీనిబహిష్కరించండిఅని కాంగ్రెసు ఆజ్ఞాపించిందిగనక. "సైమనుకమిటీ! వెళ్లిపో" అని నల్లజెండాలకు చేతబట్టి కేకలు వేసినాము. నల్లజెండాలున్న నల్లవాళ్లకున్ను తెల్లవాళ్లు భయపడ్తారా? తాటియాకు చప్పుళ్లకు కుందేళ్లు జడుస్తాయా? "మీకర్మంమీది పొండి" అని వాళ్లపని వాళ్లు చేసికొని వెళ్లిపోయినారు. ఓడ్రులకు ఒరిస్సారాష్ట్రం వచ్చింది. సింధీలకు సింధురాష్ట్రంవచ్చింది. మూతిముడుచుకున్న మనవల్ని మాత్రం నోరెత్తవద్దన్నారు. పెదవి కదల్చవద్దన్నారు. నిరోధ్యం నిర్వచనం అన్నారు. పెదవికిదల్చవద్దు గట్లాడవద్దు అని చెప్పి అవిషయమైన చర్చ బందుచేసారు. మనగతి శుద్ధాంధ్ర నిరోధ్య నిర్వచన ప్రబంధం అయింది.

మన ఆంధ్రుల సామ్రాజ్యం ఏనాడో కృష్ణదేవరాయలు కాలంలో అవిచ్ఛిన్నంగా అఖండంగా హంపిలో వెలిగిందని మనం సంతోషిద్దామా అనుకుంటే అదికూడా కన్నడంవాళ్లకు కన్నెర్రగాఉంది. "కర్ణాట సామ్రాజ్యం మాదిగాని మీదికాదు. కృష్ణదేవరాయలు కన్నడ సామ్రాట్టుగాని ఆంధ్ర సామ్రాట్టుకాదు. మీవాడుకాదు పోపొండి" అని వాదిస్తూ మనకు ఎదిరివారసులుగా ప్రతివాదులుగా తయారైనారు. రాయలసీమవాళ్లు రాయిలాగున భీష్మించుకుని సర్కారులవారితోచేరము అని సర్కారువారితో స్పష్టంగా చెప్పకున్నారు. ఇదంతాచూస్తే ఆంధ్రరాష్ట్రానికి నిజంగా దుర్గశాపం ఉన్నదనే తోస్తోంది. కాని మన త్రిలింగదేశానికి మూడుమూలలలోను శంకరుడు లింగరూపిణియై మనకు అంగరక్షగాఉండి కాపలాకాస్తూ ఉంటే దుర్గ యీవిధంగా మనకు శాపం ఎందుకు పెట్టిందనేవిషయమై నాకు సందేహంకలిగింది. మా ప్రకాశరావుకూడా యీ విషయంలో చాలా పరిశోధనలుచేసి పండితులతోకలిసి చర్చించి చూశాడు. మొన్న వినాయకచవితినాడు ప్రకాశరావు అందుకు మూలకారణం తనకు బోధపడిందన్నాడు. పూజంతా అయినతర్వాత నేను వడపప్పులో అరటిపండ్ల ముక్కలుకలుపుకొని ప్రసాదం రుచి చూస్తూవుంటే అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లుగాదుర్గశాపకారణం, దాని అంతరార్థం తాను గ్రహించినదంతా నాతో యిట్లా చెప్పాడు:—

"మనకు పంచముడేవనుని చెప్పబడే మహాభారతాన్ని రచించిన వ్యాసులవారు తాను రచించి చెప్పే పురాణంయావత్తు నిర్విఘ్నంగా లిఖితంగా గ్రంథస్థంకావలెనని ఏతోజన సంకల్పించుకొనాన్నారో, ఆనాడే విఘ్నేశ్వరుణ్ని తనచేతికిందకూర్చుండి వ్రాయడానికి ముస్తాబ్దీగా ఏర్పాటుచేసాడు. భారతం పూర్తికాగానే గణపతి ఉద్యోగకాలపరిమితి అఖరైపోతుంది. ఆమాట నిజమే. తాత్కాలికమైన టెంపొరరీ గుమాస్తాపని అయినప్పటికీ, అంతవరకూ నియతోద్యోగిగా ఉంటున్న విఘ్నేశ్వరుడు వెంటనే అందుకు అంగీకరించి వచ్చిచేరాడు. కాని, నేను గ్రహించినది ఏమంటే, విఘ్నేశ్వరునకు వ్యాసులవారు ఆ గుమాస్తాపని యిచ్చినప్పుడు ఒక మరతు విధించారట. ది మీరు విన్న మరతుకాదు. అరంభించింది ఆపకుండా చెప్పుతానే మరతుకు వ్యాసులవారు సమర్థుడు గనుక ఒప్పుకొని ఉండవచ్చు. కాని విఘ్నేశ్వరుణ్ని యెక్కువగా బాధించినమరతు అది కానేకాదు. విఘ్నేశ్వరుడు తనవెంట తన వాహనమైన ఎలుకనునుమాత్రం తీసికొని రాకూడదనే ఒక పెద్దమరతు విధించాడు. పెద్దజుజ్జుతో, కూర్చుంటే కదలలేని యీ మహాకాయుడు ధాన్యంకాటా బస్తాకంటె అధికంగా ఆగమపక్షం 200 పౌనులైనా ఉంటాడనిన్ని, అందువల్ల ఈ భారాన్ని వహించలేక క్రిందనున్న రెయిలుక చచ్చిపోతుందనిన్ని వ్యాసులవారికి భయం ఉంటే ఉండవచ్చు. కాని అసలు కారణం యీ భూతదయకాదు. వ్యాసులవారిగ్రంథం విఘ్నేశ్వరుడువ్రాసి, ఎక్కడైనా ఏమూలనైనా దాచిపెంచితే, ఆగ్రంథాన్ని యీ ఎలుక గ్రహించేస్తుందనే భయంతో వ్యాసులవారు ఆపరతు తప్పకుండావిధించివుంటారు. అందువల్ల వ్యాసులవారివద్ద పనిచేసినంతకాలం సొంతవాహనం విడిచిపెట్టి గణపతి ఏరిక్షామీదనో తిరిగివుంటాడు-ఏంజేస్తాడు?

అవసరమైతే ధనకనక వస్తువాహనాలు కూడా పరిత్యజించాలి. ఈయుద్ధసమయంలో పెట్రోలుఖర్చు తగ్గిస్తే ఉద్యోగస్థులు తమ మోటారుకారువాహనాలు పెట్టులో మూలపడవేసివుండవలెనా అక్కరలేదా? మనదేశంలో ఇంకా పరవాలేదు. సమృద్ధిగా కిరసనాయిలుగనులు, అక్షయమైన కుజేర నిధులులాగునున్న రుమేనియా దేశంలోనే,

(4 వ పేజి చూడుడు)



వలదు!

—(88)—

'రవి'

ఎలుకమొద లేలికవరకు గలుగు సర్వ
జీవనాధారు డయ్యు కృశించి నేడు
బ్రతికియున్నాడు జీవచ్ఛవమ్ముపోలె
వలదు రైతుజీవితము దుర్భరము మాకు.

తినినయాహార మది నెమరునకురాక
పగటిగొడవలతో దల పగిలిపోయి
రాత్రికనుమూయగనె పరరాజు లెగసి
సర్వ మాక్రమించి తనను జంపినట్లు
కలలుగనెడి రాచరికమ్ము వలదు మాకు.

తమయనర్గళ కవితామృతస్రవంతి
చే తెలుగుగడ్డ ముంచివైచిన కవీంద్రు
లన్నమున కావటించిరి అట్టికవుల
పులకరింతలు కలనైన వలదు మాకు.

గాఢతిమిరాన వెలుగు దుఃఖమున సుఖము
తెలిసికొనుజ్ఞాన మొకటె కావలెను మాకు.

గ్రంథవిమర్శ

ఆటువేల నియోగులు

నందవరీకులు

ప్రకాశకులు—శ్రీ దూపూరు జగన్నాథశర్మగారు. ఆత్రేయాశ్రమం, దేవాలయం వీధి, కాకినాడ వెల 0-4-0.

నన్నయభట్టు విరచితంబైన చాముండికా విలాస ప్రకరణమునకు శ్రీ జగన్నాథశర్మగారు వివిధాంశములు చేర్చి ప్రకటించిరి.

ఈగ్రంథమున ఆటువేలని యోగుల వృత్తాంతమును, నందవరీకుల ఉదంతమును వివరింపబడినవి. నందచక్రవర్తియను రాజు నందవరపురమున వసించుచుండెను. ఒకనాడు సిద్ధయోగియొకడు, ఆనికడకరిగి, ఆతనిచే గౌరవింపబడి, మంత్రితములైన పాదుకలను వానికొసగి, మంత్రము పఠించి ధ్యానించిన యెడల వానిప్రభావము వలన నతడు వారణాసిపోయి గంగాస్నానము జేయజాలునని పలికి నిష్క్రమించెను. నందచక్రవర్తి సిద్ధుడుపదేశించిన లెఱుపున వాచరించుచు ప్రతిదినము తెల్లవారకముందు కాశీక్షేత్రమున కరిగి సుస్నాతుడై మరలి వచ్చుచుండెను. ఒకనాడు వానిభార్య వాని ననుగమించినది. మరలివచ్చుటలో ఆంకిలిసెల వలన నామె మైలపడినది. రాజు తొట్రుపడుచుండ దీరమందలి విప్రులది గ్రహించి ఆమెను పరిశుద్ధ జేసెదమనిరి. తన రాజ్యమందలి అర్ధభాగమును వారికిచ్చెదనని నందచక్రవర్తి చాముండికాదేవి మ్రోల ప్రతిజ్ఞ జేసెను.

పరిశుద్ధమైన అర్ధాంగితో ఓడు నాడే స్వస్థలమును జేరుకొనెను. తరువాత కాశీలో కాటకమువలన పీడింపబడి పూర్వోక్తవిప్రులు ఆటువేల యైదువందల సంఖ్యతో (అర్ధరాజ్యమును పడయు నాశతో) నందవరమున కరిగిరి. సాక్షులను తోడ్కొనిరండని రాజు వారితో జెప్పెను. ఆటువేల విప్రులు వెనుక నిలిచి, దక్షిణ దేశమున వృత్తులను, ఉద్యోగములను సంపాదించుకొనిరి. వీరే ఆటువేల నియోగులన బరగిరి. ఏనూలుగురు బ్రాహ్మణులు కాశీ జేరుకొని, చాముండికా సమీపమున తపసొనరించి, ఆమె ప్రసన్నతనుపడసి, ఆ మహాశక్తిని దోడ్కొనిపోయి నందపురపరిసరమున నిలిపిరి. చక్రవర్తి దేవినిసేవించి విప్రులకు నందపురములో నర్ధరాజ్యము నొసగెను. ఆ బ్రాహ్మణులు నందవరమును అగ్రహారముగా పడయుటచే నందవరీకులనబరగిరి.

గణపతి దేవుకడ మంత్రిగానుండిన గోపరాజు రామన్నగారు, సూర్యగ్రహణసమయమున దానమునుపట్టి మూడుసిలాలకై తేనె ముద్రికనుపడసి, ఆ కాలపరిమితిలో ఆటువేల మంది నడువరులకు గ్రామకరిణీకాధికారములు దక్కులుపలుచిన వృత్తాంతమునుకూడ శ్రీ జగన్నాథశర్మగారు తెలిపిరి. పెక్కు చారిత్రక ప్రమాణములను పేర్కొని, ఆర్వేలవారును, నందవరీకులును క్రీ॥ తొలి పదునొకండవ శతాబ్దమున ఆర్యావర్తమునుండి తరలివచ్చి ఆంధ్రభూమిలో స్థిరవాస మేర్పరచుకొనిరని పలికిరి. వీరి పరిశోధనము ప్రసంశనీయమైనది.

పొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

మీకు తెలుసా?

'సత్యశర్మ'

1. తియ్యగా ఉంటానిగ్గాను సోడాలో కలిపేది పంచదారకాదు. అతిమధురం (సాక్రిన్) అది పంచదారకన్నా 300 రెట్లు ఎక్కువ తీపిగా ఉంటుంది.

2. వారంలోని ప్రతిదినం ప్రపంచంలోని ఏదో ఒక జాతిచే పవిత్రంగా పరిగణింపబడుతుంది. ఆదివారం—క్రైస్తవులకూ; సోమవారం—గ్రీకులకూ; మంగళవారం—పర్షియన్లకూ; బుధవారం—అస్సీరియన్లకూ; గురువారం—ఈజిప్షన్లకూ; శుక్రవారం—మహమ్మదీయులకూ; శనివారం—యూదులకూ: పవిత్ర వాసరాలు.

మరి మన కా(హిందువులకు)?అన్నీనూ!!!

3. గ్రీన్విచ్ నక్షత్రశాల (ఆజ్జర్వేటరీ) సం 1675లో 2వ ఛార్లెస్ శంకుస్థాపనచేశాడు.

4. ప్రపంచంలో ప్రప్రథమముగా 'అమెరికా'అని పిలవబడ్డ భూభాగం బ్రెజిల్ (దక్షిణమెరికా).

5. మహాసముద్రాల్లోకల్లా మహాసముద్రం పసిఫిక్ మహాసముద్రం.

6. గత మహాయుద్ధకారణంగా జర్మనీ మిత్రమండలికి కోల్పోయిన భూభాగాలు ఇవి (అ) టోగోలాండ్; (ఆ) కామెరూన్స్; (ఇ) టాంగనీకా; (ఈ) నైరృతి ఆఫ్రికా; ఇవన్నీకూడా ఆఫ్రికాలోనివే!

అహింసా తత్వము

కర్త:— శ్రీ దూపూరి వేంకటరమణ భారతిగారు, కాకినాడలోని శ్రీ డి. జగన్నాథశర్మగారియొద్ద గ్రంథప్రతులు లభించును.

ఇది యీశ్వర పుస్తక భాండాగారము (కాకినాడ) రజతోత్సవ సందర్భమున సమాన్వితమైన పోటీవ్యాసము.

గ్రంథకర్తగారు కడు కౌశలముతో అహింసా తత్త్వమును పరిశీలించిరి. ప్రసిద్ధ హిందూ సంప్రదాయము నుండియును, శాస్త్రములనుండి యును ప్రమాణములను, దృష్టాంతములను పేర్కొనినారు.

"అహింస" ను గురించిన చర్చ నేడు విశేషముగ భారతదేశమున జరుగుచున్నది. ఆత్మసంరక్షణమునకై హింసకు చేయి జేసికొనవచ్చునని హిందూమహాసభవారువాకొనుచున్నారు. "యాగపరమయినట్టి హింస" ను అహింసగానే పరిగణింపవలనునని గ్రంథకర్తగారు వచించిరి. వీరితో నేకీభవింపని వారి సంఖ్య అధికమగుట నిస్సంశయము. పశువు క్షేమార్థమై తాను బలిగావలచిన దిలీపుడే, ఆత్మముక్తికై పశువును బలియిచ్చువానికంటె మహిమోపేతుడని నొక్కి చెప్పబెట్లును. ఒరుల ముక్తికై తాను నరకమున మ్రగ్గవలసి వచ్చినను మ్రగ్గెదనని రామానుజస్వామియును ఆతని యనంతరము వివేకానందస్వామియును పలికిరి. ఎదుటివారి యాకలి దీర్చుటకై, ఎదుటివారి నుద్ధరించుటకై తమ శరీరములనుకోనియిచ్చి తమయవయవములను దానమిచ్చినవారిని గుఱించిన పవిత్రోదంతములు భారతగ్రంథములందు గలవు. యాగమునకా గమును చంపి, మరిజన్మమున భాగమైనవానివృత్తాంతము నశేషు లెఱుంగుదురు. హింసయనినపుడు శరీరమునకే కాదు మానసమునకైనను కటూక్తులచే కలుగునవియు, అట్టి హింసనైనను జేయకుండుట పరమధర్మమనియు మనుమనీషులే వేవాకొనిరి. గాంధిజీఅనుసరించు అహింసకేవళమురాజకీయములకే సంబంధించినదని తలచుటతప్పు. మనుష్యజీవితమంతటి ప్రత్యేకమందును, మానవక్రియాంగణమందలి ప్రతి విషయమందును, మనోవాక్కాయములందును అహింస అక్కరకైనదనియు, కావున రాజకీయములందును, అది యనుష్ఠింపబడవలెననియు, ఈ యాశయసిద్ధికై మానవుడు తొలిలో నంతఃకరణశుద్ధి సంపాదించవలెననియు మహాత్ముడు పలుమారు ముక్తకంఠముతో పలికినాడు.

అభిప్రాయభేదము అపరాధము కాదనిరి. ఇట్టి పోటీవ్యాసములద్వారా వైజ్ఞానిక విషయములను గురించిన చర్చలను, సత్యాన్వేషణమునకును మార్గదర్శకులను శ్రీ కుళ్వరపుస్తక భాండాగారాధిపతులు వందనీయులు. (జి. స)

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

సెప్టెంబరు 1-వ తేదీ మొదలు 7 వ తేదీవరకు వారఫలితాలు

ధరలు

ప్రత్తి, పట్టు, ఉన్ని

ఉన్నిధర 3 వ తేదీనుండి 15% వరకు హెచ్చవచ్చును. పట్టు నిలచియుండును. ప్రత్తి 2, 3, 4, 7 తేదీలలో విక్రయమునకును 1 తేది కొనుగోలునకును అనుకూలము. 5 వ తేదీనుండి క్రమేణా ప్రత్తిధర తగ్గవచ్చును.

బంగారు

4, 6 తేదీలలో విక్రయమునకు ఇతర తేదీలలో క్రయమునకును అనుకూలము. 3 వ తేదీనుండి 1 తులమునకు 0-4-0. మొ. 0 6-0 వరకు హెచ్చవచ్చును.

వెండి

4 తేది మాత్రం కుంపుధర హెచ్చును. వారంలో అంతా మందముగానేయుండును.

ఇనుము

ఈవారంలో అంతాధరలు హెచ్చుగా యున్నను, క్రయవిక్రయములు చాలా మందము అనును.

వాటాలు-ఋణపత్రములు

4, 6 తేదీలలో హెచ్చుగను, 7 తేది తగ్గగను ఇతర తేదీలలో స్థిరముగను చెలామణి యుండును. టి, రబ్బరు ప్రత్తివాటాలు గిరాకి యుండును.

ధాన్యములు-ఆహారవస్తువులు

పప్పుదినుసులు, నూనెగింజలు, చక్కెర, బెల్లము ఈ వారము 4 నుండి మందముగ నుండును. ఈ వారములో పంజాబులోని గోధుమపంటకు దెబ్బ తగులవచ్చును. కాన గిరాకి హెచ్చవచ్చును. కాని గ్రహణము వల్ల వ్యాపార మందము కలుగును.

గ్రహణము

5-9-41 రాత్రి 10-45 గంటలకు చంద్రగ్రహణము కలుగును. పుబ్బ, శతభిషనక్షత్రజాతపులకు, ఆరోగ్యభంగము, ధనసమృద్ధి, మనోవైకల్యము, ఒక మాసమువరకు నుండవచ్చును.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో 1, 7 తేదీలలో తప్ప ఉద్యోగ,వ్యాపారాదులలో బాగానే జరిగిపోతుంది. అయినా పెద్ద పెట్టుబడులతో కూడినవి. దూరపు ప్రయాణము అంత మంచిది కాదు. మిత్రులతో టి బంధువులతో టి 1, 7 తేదీలలో జాగ్రత్తగా యుండడం చాలా అవసరం కావచ్చు. చిన్నలోపాలను కూడా వారు పెద్దవిగా తలంచడానికి వీలున్నది. 1వ తేదీ యత్నభంగము. ఉద్యోగాదులయందు సోమరితనము కలుగడానికి 7 తేదీ ఆరోగ్యభంగానికి వీలున్నది. చరాస్తి పరిష్కారానికి ఈవారం అనుకూలం కాదు. 1-2--3-7 తేదీలలో నూతన యత్నం వెనుక లాభకరం.

వృషభం

(కృత్తిక 2-3-4 పాదాలు రోహిణి మృగశిర 1-2 పాదాలు ఈవారంలో 2-4 తేదీలలో తప్ప మీ పరిస్థితులు మీకే చిత్రంగా కాన్పించవచ్చు. కోదనకున్నది. కావడానికి, అవు ననుకొన్నది కాకపోవడానికి వీలున్నది. కుటుంబ, చరాస్తి వ్యవహారాల్లో 4 నుండిజాగ్రత్త చాలా అవసరం. 5-6-7 తేదీలలో మీకు ఎంతో అనుకూలంగా కావలసినవి కూడా ఏమాత్రం అజాగ్రత్తగా యున్నా పాడైపోవచ్చు 3-5 తేదీలలో ఆకాల భోజనానికి అసౌఖ్యానికి వీలున్నది. 2-4 తేదీలలో మీ నూతన యత్నం అనుకూలంగా నెరవేరవచ్చు.

మిథునం

(మృగశిర 3 4 పాదాలు. ఆరుద్ర, పునర్వసు 1-2-3 పాదాలు).

మీకు ఈవారంలో 3-వ తేదీదాకా బంధుమిత్రులవల్ల తొందర కలుగడానికి యత్నకార్యభంగానికి వీలున్నది. 4-5 తేదీలలో ఉద్యోగ, వ్యాపారాల్లో లోటుండదు. కాని పైవారితో కొంతమాట పొరబాటు, వాగ్వాదం కలుగవచ్చు. 6-7 తేదీలలో మీ ప్రయత్నం బహుజాగ్రత్తతో నెరవేర్చుకుంటారు. భోజనసౌఖ్యం, మిత్రులతో విలాసంగా విహరించడానికి వీలున్నది. 2-4 తేదీలలోని మీ నూతనయత్నం నిర్విఘ్నంగా నెరవేరుతుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం. పుష్యమి, ఆశ్లేష).

ఈవారంలో మీకు 2-3-4-5 తేదీలలో ఏ ప్రయత్నంచేసినా అడ్డుతగులడానికి వీలున్నది. కాని జాగ్రత్తగా మెలకువగా యుంటే యత్నకార్యం నెరవేరవచ్చు. లేనిపోని దురూహలకూ, నెప్పుడుమాటలకూ ఏమీచోటు ఇవ్వకండి. ప్రయాణంకూడా మానుకోండి. 1 తేదీ శరీరసౌఖ్యం, ఇష్టకార్యసిద్ధి కలుగుతుంది. 6-7 తేదీలలో నూతనమిత్రసౌఖ్యం, ఆరోగ్యవృద్ధి, వ్యాపారలాభం యుంటుంది. 2-4 తేదీలలోని నూతన యత్నం వెనుక లాభకరం.

సింహం

(మఘ, పుబ్బ ఉత్తర 1 పాదం)

4 నుండి వారాంతం దాకా మీ ధైర్యం చెడడానికి నూతన యత్నానికి వెనుకంజ వేయడానికి వీలున్నది. లేనిపోని తగాదాలకు చోటు ఇవ్వకండి. ఆరోగ్యం సౌఖ్యం సాధారణంగానే యుంటాయి విద్యావకర్తలకు భంగంకలుగవచ్చు. 1, 2 తేదీలలో ఋణపరిష్కారం అనేది ఒక సమస్యగా పరిణమించవచ్చు. 3, 4 లలో చిన్న ప్రయాణం జరుగడానికి, విలాసంగా గడుపడానికి వీలున్నది. 4, 5 తేదీలలో ఆస్వస్థత, కలహం కలుగవచ్చు.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ ఆర్థిక, ఆరోగ్య, వ్యవహారాలు మిశ్రమ ఫలాలు కలిగి యుంటాయి. సమయానుకూలత, జాగ్రత్త యుంటే లాభకరంగా నెరవేరుతాయి. లేకపోతే వెనుక నిందించవలసి వస్తుంది, ఏమేమో సత్కార్యాలు చేయాలనీ, గౌరవంకోసం,ప్రాపులాడుతారు. ప్రయాణం చేయవలసివస్తే 4-5 తేదీలలో కొంచెం జాగ్రత్త అవసరం. పెద్ద చెలామణి తగ్గడానికి, ఆరోగ్యభంగం కలుగడానికి 6-7 తేదీలలో వీలున్నది. ఉద్యోగవ్యాపారాల్లో కార్యక్రమం కూడా సరిగా నెరవేరదు.

తుల

(చిత్త 3-4 పాదాలు స్వాతి, విశాఖ, 1-2-3 పాదాలు,)

ఈ వారంలో 3 తేదీదాకా యత్నకార్యములు సరిగా నెరవేరకపోవటానికి,భయానికి, అనారోగ్యానికి వీలున్నది. 4 నుండి ఉద్యోగ వ్యాపారాల్లో ఏలాటి లోపము ఉండదు. ఆరోగ్యవృద్ధి కలుగుతుంది. కాని సదా ఏదో యోచనకు గురియౌతారు. స్వకార్య నిర్వహణంలో ఎవరూ లోపం పట్టలేరు. 2-3 తేదీలలో ఇతరుల తప్పులన్నీఎన్నడానికి మీతప్పులను ఆలోచించకపోవడానికి వీలున్నది. 4-7 తేదీలలో మీ యత్నం నిర్విఘ్నంగా నెరవేరుతుంది.

వృశ్చికం

(విశాఖ 4 పాదం. అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో నూతన యత్నానికి ముఖ్యకార్య ముగింపులకు 2, 3, 4 తేదీలు చాలా అనుకూలంగా యుండవు 5, 6 తేదీలలో శ్రమజాస్తిగా యుండడానికి శయనసౌఖ్యం, భోజనసౌఖ్యం లేకపోడానికి వీలున్నది. 7 తేదీ చిన్నలకు ఆరోగ్యకరంకాదు. బంధువుల వల్ల ఒత్తిడికూడా కలుగవచ్చు. 1 వ తేదీ కర్చు హెచ్చడానికి, లెక్కలలో పొరబాటు కలుగడానికి వీలున్నది. ఉద్యోగ వ్యాపారాలలో హెచ్చుతగ్గు యుండదు. ప్రయాణం జరుగదు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1 పాదం.)

ఈవారంలో ఎంతమోచ్చు కలిగియున్నా బంధుమిత్రులవల్ల, ఇరుగుపొరుగువారివల్ల 4 వ తేదీదాకా ఏదో ఒక పొరుపు రావచ్చు. అంతవరకు అనవసరకర్చులకు అనారోగ్యానికికూడా వీలున్నది. 5, 6 తేదీలలో ఉద్యోగ వ్యాపారాలలో మీ అంచనా సరితప్పదు. మీ మిత్రులు, అధికారుల్లు మీ సలహా పైనానే నడుచుకుంటారు. 7 తేదీ అజీర్ణంవల్ల అనారోగ్యంగా యుండవచ్చు, నూతన యత్నానికి 6 తేదీ బాగున్నది.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో ముఖ్యంగా 6 తేదీదాకా మీకు చెలామణి తగ్గడానికి అనవసర కర్చులు హెచ్చడానికి రావలసిన సహాయం సమయానికి రానందువల్ల విసుగుదలగా యుండడానికి ఎంతో వీలున్నది. ఉద్యోగవ్యాపారాల్లో కూడా శ్రద్ధ యుండదు. ముఖ్యకార్యక్రమం పైవారానికి మార్చుకొని విశ్రాంతి పొందడం మంచిది. 5, 6 తేదీలలో లేనిపోని విచారానికి గురికావచ్చు. 2, 4 తేదీలలో నూతన యత్నం నెరవేరకపోవడం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 2 వ తేదీనుండి ఆరుగురు దాకా మీ పరిస్థితులలో పెద్దమార్పు ఏమీ యుండదు. కాని పైవారంనుండికొన్నిచూసాలుగా యుండే పరిస్థితులు అనుకూలం కావ

(5 వ పేజి చూడుడు)

బౌద్ధయుగము - భారతదేశం

పరంపరాభివృద్ధి - నాడు మానవజీవితరుచుల చూరగొన్న భాష యేది ?

శ్రీ చాపరాల సత్యనారాయణరావు—బి. ఏ., బి. ఇ. డి.

గత వ్యాసంలో క్రీ. పూ. 8 వ శతాబ్దాంతమందును, 7 వ శతాబ్దప్రారంభ మందును, లిపి ఒకరూపంలో భారతదేశంలో ఆకృతిని ఏర్పరచుకొంది అని వ్రాసితిమి. అప్పటికి ఒక ఆకృతిని సెంతడానికి చీనిజన్మ అంతకు ముందే అయివుండాలి. జన్మకు సంబంధించిన పరిశోధన కొంతకాలం పోయిన పిదప విపులాకారంలో పాఠకులకు విన్నవిస్తాము. లిపి భారతసీమలోనే జన్మించింది అని చెప్పడానికి కూడా ఇంకా కొన్ని సోదాహరణాలు ఆంధ్రపాఠక లోకానికి తర్వాత తెలుపుకొంటాము.

పాశ్చాత్య పండితులు వాకొనినట్లు బేబిలన్‌లో ఒక ఆకృతిని ఏర్పరచుకొన్న అక్షరాలు, పుస్తకాలు రాయడానికి, జ్ఞాపకార్థమై కొన్ని వ్యాపార విషయాలు రాసికొంటానికి అనువైన భాష స్వీయజీవితములో ఒక విధానాన్ని అందుకొందని మనం నిస్సంశయంగా తలచవచ్చును. బేబిలన్‌లో వున్న లిపివిధానం భారతమాగాణిలోనికి ఏలరాలేదు? ఒకరి దగ్గరనుండి ఒక వస్తువును అనుకరణరూపంగా ఎరువు తెచ్చుకొనునిత్థిలో మనకు ఉపజ్ఞ నశించి, ఆవున్న మూర్తిని అలాగే గ్రహిస్తాం. ఆధునిక నాగరికతలో, విద్యావిధానంలో పాశ్చాత్యానుకరణ చాలా వుంది. దాన్ని అలాగే మనం గ్రహించాం. కొన్ని శతాబ్దాలు నశిస్తే, తర్వాత ఆనాగరికత మూర్తిభేదం చెందుతుందంటే సత్యమైన వాదము. బేబిలన్‌నుండి మనకు లిపివిధానం వస్తే, ఆ దేశంలో లిపి ఏ తీరులో వుందో ఆ తీరుతోనే మనదేశంలోనికి వలసవచ్చేది.

పాశ్చాత్యులు ఇంకొకవిషయంలో మనల్ని మధ్యపరుస్తున్నారు. కుడినుండి ఎడమకు సెమిటిక్ భాషలో రాయడం ప్రారంభించాక పూర్వమే ఆ భాషలిపిలోనుండి మన లిపి అచటనుండి ఇచటకు దొడుతీసిందని రాస్తున్నారు. ఈ వాదము నేలవిడిచిన సాముగా వుంది. సెమిటిక్ భాషలకు కుడినుండి ఎడమకు రాయడం సహజరూపం అయితే, అది ప్రారంభింపబడినప్పుడే కుడినుండి ఎడమకు దొర్లనేర్చి వుంటుంది మొదట ఎడమనుండి కుడికి ప్రారంభమై తర్వాత కుడినుండి ఎడమకు నడిచిందిఅంటే చరిత్రకారుడు సమ్మతించలేదు. అట్లు ఎప్పుడూ జరుగదు. అందుకు చారిత్రకమైన ఆధారాలు పాశ్చాత్యపండితులు చూపలేరు. కాక యీవాద మెందుకు మూర్తీభవించింది అంటే, దాని కొక్క ప్రయోజనముంది. కుడినుండి ఎడమకు దేకేలిపిలోనుండి ఎడమనుండి కుడికి పోయే మన లిపి పుట్టింది అంటే నమ్మగల కనుక సెమిటిక్ లిపి కుడినుండి ఎడమకు మారకముందు భారత లిపి ఆ సెమిటిక్ లిపిలో జన్మించింది అని వారు రాశారు. ఎంత స్థూలంగా విచారించినా సెమిటిక్ లిపి నుండి భారతదేశ లిపి పుద్భవించింది అన్న వాదం పరాస్తమగుచున్నది.

ఇక భారతలిపి స్వీయజీవితంలో యెట్టి కష్టసుఖాల అనుభవించిందో విచారిద్దాం.

భారత సీమలో ఇటికరాళ్లపై అక్షరాల రాయు ఆచారం చాలా తక్కువ. కొన్నిచోట్ల ఇటికరాళ్లు దొరికినై వానిపై చిన్న చిన్న వాక్యాలు రచించబడ్డాయి. ఆ అక్షరాలు ఎక్కడ రాస్తాడు? ఇటికపనివాడే రాయాలి. కాని ఇటికలపైన రాయబడ్డ లిపి ఒక నిర్ణీత విధానంలో మనకు జారి చూపుటలేదు. డాక్టరు హేనా అను పాశ్చాత్య పండితుడు ఒకఇటికపైన రాయబడిన సిద్ధాంతసూత్రాలు కొన్నిటిని కనిపెట్టెను.

తరుచుగా మనదేశంలో రాగిరేకులమీద, బంగారపు రేకులమీద శాసనాలు రాయబడివున్నాయి. రాతిని కూడా మనదేశీయులు విరివిగా శాసనాలు రాయడానికి వాడివుండిరి. తక్షశిల శాసనాలు రాగిరేకులమీద రాయబడివున్నాయి. మంగన్ శాసనాలు కూడా రాగిరేకులమీద రాయబడినవే. రాతకు తరచుగా చెట్లతాటలను, ఆకులను ఎక్కువుగా మనవారు వాడేవారు. అలా చెట్లతాటలపైన రాయబడిన రాతప్రతి దొరకింది. భోటలక్కు 13 మైళ్లదూరంలోవున్న గోలింగ్ విహారంలో దొరికింది. ఖరోష్ఠిలిపిలోవుంది. యీలిపి పశ్చిమోత్తర భారతమాగాణిలో 500 సం॥ క్రీ. పూ. లో అమల్లోకి వచ్చింది. ఈలిపి గాంధారప్రాంతంలో ప్రాంతీయంగా నాడబడేది.

ఇంకొక రాతప్రతి దొరకింది. దాన్ని బవర్ అనే దొర సంపాదించాడు. అది చెట్లతాటలపై రాయబడివుంది. అయితే ఆ తాటలకు దారం గుచ్చేందుకు రంధ్రాలున్నాయి. గ్రంథాన్ని పూర్తిగా కట్టుటకు ఆతాటలకు రంధ్రాలు ఏర్పరచి, దారములతోనిపి, కట్టగా కట్టేవారు. ఇది భారతీయునకు ఆశ్చర్యమైన విషయం కాదు. కవిలికట్టలు ఆ విధానంలోనే వాడబడేవి. రాతప్రతితాళపత్రాలు ఇటికి భారతసీమలో దొరుకుతవి. ఈ రాతప్రతి క్రీ. త. 4 లేక 5 శతాబ్దాల ప్రాంతాలదని వూహింపబడ్డది. ఈ ప్రతి మింగైప్రాంతాల్లో దొరకింది. దీనిలోని భాష సంస్కృతభాషగా పరిశోధకులు నిర్ణయించిరి.

మరి ప్రాచీనమైన ఒక రాతప్రతి టర్కిస్థానంలో దొరికింది.

మనమిపుడొక విషయాన్ని నిర్ణయించాలి. గోలింగారాతప్రతిలోవున్న భాష ఒక ప్రాంతీయభాష అయితే దానికి పాళీభాషకు సంబంధముంది. పాళీభాషనుండి తరువాతకాలంలో పుట్టిన ఒక లిపినుండి జన్మించిన భాష అది. కాని దానికన్న తరువాత దొరకిన రాతప్రతిలో సంస్కృత భాష ఉన్నది అంటే సంస్కృత భాష కన్న పాళీభాష ప్రాచీనమైందని నిర్ణయించవచ్చునా? గోలింగారాతప్రతి మింగైరాతప్రతికన్న ప్రాచీనమైంది. సంస్కృతము కన్న ఆ రోజుల్లో ప్రాంతీయదేశభాషలు పాళీప్రాచీనములుగా మనం నిర్వచించవచ్చును.

ఇలా నిర్ణయించడానికి ఇంకా కొన్ని ఆధారాశేషాలున్నాయి. శాక్యస్తూపము చాలా ప్రాచీనమైంది. ఇంతకుమించి ప్రాచీనమైన స్తూపాన్ని చరిత్రకారులు కనిపెట్టలేదని చరిత్ర తెలుపుచున్నది. ఆ స్తూపంలోని భాషావిధానాన్ని పరిశీలిస్తే మనకు కలిగిన సంశయం నివారణకాక మానదు.

ఆ స్తూపంలో వున్న భాషాతీరులో—

1. భాష దేశభాషలో వుంది.

2. హల్లులు తీరులేనివిధానం. అవలంబింపబడ్డాయి.

3. అచ్చులలో ఐ ఉ లు ను, ఒక్కొక్కచో ఏ ఓ లు ను మాత్రం కొంత తీరెరిగిన జీవితాన్ని చూపినై.

4. హల్లులు ద్విత్వరూపంలో లిఖింపబడలేదు. హల్లులు ద్విత్వస్వరూపం నేటిఇటాలియన్ భాషలోవుంది.

5. ద్విత్వాలు ఒకచేరికను చెందలేదు.

శాక్యులు అను పదములో శకియ్‌స్ అనిగా, శకియస్ అనిగానివుండేది. శాకియానం గాని సక్కియానం అనిగాని వుండాలి. వారు సక్కియాననాంగ్ అని వుచ్చరించేవారు. ఉచ్చారణసౌలభ్యంగల పదసముదాయం ఆనాటికి ఏర్పడలేదు. వారికి దీర్ఘాచ్చులకు, హ్రస్వాచ్చులకు తారతమ్యం తెలియదు.

ఈస్థితిగల భాషమదాటితే ఆ శోకుని శాసనాలమనం సమీపింతుము.

ఆ శోకునిశాసనాలు చాలావరకు అభివృద్ధి చెందినభాషలోనే రాయబడ్డాయి. హ్రస్వాచ్చులకు, దీర్ఘాచ్చులకు తారతమ్యం కనిపెట్టబడింది. అక్షరాలు చక్కని పోలికవు, ఆకారాన్ని ఏర్పరచుకొన్నాయి. లిపి ఒక్క నిర్దిష్టగమ్యస్థానాన్ని చేరింది.

అయితే అక్షరాలు చెక్కేవారు ఒకపని అదనంగా చేసేరు. మామూలుగా ప్రజల్లో వాడుకలో వుండి ప్రజల నిత్యకృత్యాలతో చుట్టరికాన్ని ఏర్పరచుకొన్న భాషను కొంతవరకు జారవిడిచి వ్యాకరణశాస్త్రాన్ని ఆశ్రయించినపదాన్ని పండితులనిపించు కోవడానికి మానవులు వుచ్చరించే మారుమూల పదాన్ని శాసనాల్లోనికి ఎక్కించారు.

ఈ విషయాన్ని ఒక వుదాహరణ పూర్వకంగా మీకు చూపుతాను. ఆంగ్లభాషలో రెండుపదాలున్నాయి. ఒకటి. వుడ్ would రెండవదికుడ్ could వుడ్ అనేపదంజర్మన్ భాషలోని వుల్ లె would అనేపదంలోనుంచి మొదట పుట్టింది. ఆంగ్లభాషలోనికి వచ్చిన తర్వాత ఆపదం పూర్తిగా మారిపోయి వుడ్‌గా వుచ్చరింపబడి అలాగే రాయబడింది. కాని కొందరు ఆంగ్లేయులు దాని పూర్వజన్మ తెలిసినవారు పదగర్భమందు "ల" కారాన్ని వుంచే వుచ్చరించిరి. మళ్లీ ఆ తీరు వుచ్చారణ పోవుటకు చాలాకాలం పట్టింది. నేడు ఆ పదాన్ని వుడ్‌గాక పలుకుతున్నారు. కాని "ల" కారాన్ని పదంలో మాత్రంవుంచుతున్నారు.

కుడ్ అనే పదంలో మొదట "ల"కారం లేదు. పండితు లనిపించుకోవాలని కొందరు పండితులు పదగర్భంలో "ల" కారాన్ని వుంచే వుచ్చరించిరి. కాని నేడు పదగర్భంలో "ల" కారంవున్నాపదం మాత్రం కుడ్‌గాక వాడబడుచున్నది. అన్యథా అయితే యీ పదం కుల్డు మొదటిపదం-వుల్లు కావాలి. అట్టివుచ్చారణ నేడు లేదు. పదసంకలనంమాత్రం వుంది.

ఇదేతీరులో ప్రాచీన భారత దేశంలోని భాషమారుతూ, నిజస్వరూపాన్ని పోగొట్టుకొంది. కొంతకాలం గతించినపిదప ఏభాష అయితే ప్రజలజీవితరుచుల చూరగొన్నదో ఆభాష క్రమక్రమంగా మార్పుచెంది, శాస్త్రబద్ధమై అనేకసంకెలలలో చిక్కి, మారురూపంలో తరువాతకాలంలో బయట పడింది.

అచ్చమైన సంస్కృతభాషలో రాయబడ్డ శాసనం ఒకటి క్రీ. త. 2- వ శతాబ్దం లో దొరకింది. రుద్రదామన్ రాజుచేత రాయించబడ్డది. దాన్నే మనం గిర్నార్ శాసనం అని పిలుస్తున్నాము. ఆ శోకుని కాలంనుండిభాష యీమార్పు చెందిసంస్కృత రూపంలో పలుపడడానికి 4 శతాబ్దాలు మధ్య గతించాయి. అప్పటికి కూడా సంస్కృతభాష దేశభాషల్ని, పాళీభాషను జయించలేకపోయింది. చివరకు క్రీ. త. 2- వ శతాబ్దంలో అధికారాన్ని పొందింది.

ఇక నాణెములమీది భాషను గూర్చి చర్చింతం. శాసనాల్లో ఏలాగు మొదట దేశభాషలు, పాళీభాష రాయబడేదో అలాగే నాణెములమీద పాళీభాషగాని ప్రాంతీయభాషలుగాని రాయబడేవి. క్రమక్రమంగా మార్పువచ్చింది. సంస్కృతభాషలో రాయబడ్డ అక్షరములుల్లోగల నాణెము చరిత్రకుఅందనది సత్యభామన్ రాజుది. అతడు క్షత్రిపరాజ తెగకు చెందినవాడు. అతనికాలం క్రీ. త. 2-వ శతాబ్దం. ఆ నాణెముపై 7 అక్షరాలున్నాయి. మొదటి ఆరుఅక్షరాలు స్వచ్ఛమైన సంస్కృతాక్షరాలే. 7-వఅక్షరం మాత్రం సంస్కృతసంధివిధికి వ్యతిరేకంగా వుచ్చరింపబడు చున్నది. నాణెములమీద కూడా సంస్కృతాక్షరాలు ప్రత్యక్షమవటతో రెండు శతాబ్దాలు గడచిన వి. దీన్ని ప్రజలు సమ్మతించలేదు. దానిపై ఏవిరాయబడిందో ప్రజలకు తెలియలేదు. అట్టి విధానానికి ప్రజలు తీవ్రమైన అసమ్మతిని తెలిపిరి. చేయునదిలేక రాజోద్యోగులు అట్టి కార్యకలాపంనుండి విరమించిరి.

నాణెముల ముద్రణాలయంలో పనిచేసే వుద్యోగులకు తమ పాండిత్యాన్ని ప్రదర్శించాలనే కోరికతో యీ పని జరిగింది. ఈ కోరిక మానవజీవితాల్లో సాధ్యత రహితమైందికాదు. ప్రతివారికి సామాన్యజనానికి తెలియని భాషల్లో ఒక మహత్తర విషయాన్ని తెలుపాలనే కోరిక పుట్టుట సహజమైనదిగా కనుపడుతూంది. తెలుగుభాషలో భారతాన్ని రాస్తూ నన్నయభట్టు కొలుత మంగళాచరణంలో శ్లోకాన్ని రాశాడు. ఆదెప్పటిదో అంటారేమో నేను కూడా ఒకవిషయాన్ని గట్టిగా చెప్పాలంటేముందు ఒక శ్లోకాన్ని వినిపించి, తరువాత దాని భావాన్ని మాతృభాషలో వివరిస్తూ తన వాదమును బలపర్చుకొనుట మానవస్వభావం. "ఏకోహిదోషో గుణసన్నిపాతే నిమజ్జతీ" అని శ్లోకాన్ని ఏకరువు పెట్టి, దాని భావాన్ని తన వుద్దేశంగ గ్రహించి తన వాదమును స్థిరీకరించుట ఒక ఆచారము. ఆంగ్లదేశంలో కూడా ఎవరైనా గొప్పవారు, రాజులు, మంత్రులు, కవులు మృతిచిన వారిసమాధులపై "లేటిన్" భాషలో వారిని గూర్చి రాసేవారు. ఇంగ్లండులో చచువు లేటిన్‌లో చెప్పేవారు. గ్రంథాలురాస్తే లేటిన్‌లో రాసేవారు. కొంతకాలం గడచిన పిదప కూడా జాన్‌సన్ మొదలగు కవులు ఆంగ్లభాషలో లేటిన్ పదాలు వేసి ఘిరంగిమోతలు మోగించేవారు. జాన్‌సన్ ఒక మారు ఎవరినో ముక్కుపొడుము అడుగదలచుకొని కొండపిటి చేంతాడంత లేటిన్ వాక్యంలో పృచ్ఛించాడని ప్రతీతి. ఇదే విధంగా కాలము గడచినకొద్దీ ప్రాంతీయ భాషలు, పాళీభాష నశించి సంస్కృతభాష అమల్లోకి వచ్చింది.

ప్రాంతీయభాషల్ని, పాళీభాషని కొద్ది గామార్చి మాట్లాడి పండితులను అనిపించుకోవాలని కొందరు. ఈ భాషల్లోని పదాల్ని, సంస్కృతభాషలోని పదాల్ని ఏకి, మిశ్రమంచేసి సంస్కృతప్రత్యయాలతో వాక్యాల్ని అంతచేసేవారు కొందరు. పూర్ణంగా సంస్కృతాన్నే వాడేవారు కొందరు వుండేవారు. ఇలా జాతి మూడుతెగలైంది. మూడవ తెగవారు తక్కినవారిని హేళనచేసేవారు. మొదటివారిని "నీచపు" భాష మాట్లాడేవారని, రెండవతరగతిని "తప్పుడు" భాష మాట్లాడేవారని ఎత్తిపొడిచేవారు. ఈ స్థితిని భరించలేక అంతా సంస్కృతాన్ని అనుసరించారు. పాళీ, ప్రాంతీయభాషలు నశించిపోయాయి. యిచట ఒక వుదాహరణాన్ని మనం తీసికోవచ్చు. ఒక చక్కని వృక్షం చుట్టూ అనేకములగు మొక్కలు, తీగలు, పెరిగాయి. దీనికి ఆ మొదటి వృక్షమే ఆధారం. చివరకు ఆ వృక్షాన్ని అణగద్రొక్కి తాము పైకివచ్చినాయి. అట్టి స్థితినే పొందింది పాళీభాష.

ఈమార్పు జరిగేసమయంలో భారతీయుల మస్తిష్కం ఒక భరించరాని మరణాన్ని అనుభవించింది. దానినుండి కోలుకొనుటకు చాలాకాలం పట్టింది.

ప్రాంతీయభాషలనుండి, పాళీభాషనుండి సంస్కృతభాష కొన్ని వేలపదాల్ని తనలో జీర్ణింపచేసికొంది. ప్రాంతీయ భాషలకు, పాళీభాషకు తీవ్రమైన తారతమ్యంలేదు. ఈ భాషలపదాలు సంస్కృతంలో చేరినపిదప అవి వుక్కు ఘుటిక లైనవి. వానిజీవితంలో పరిణామం, వైతెన్యం నశించింది. ఇలా తయారగుటకు కారణం వ్యాకరణశాస్త్రం. దాన్ని వెంటాడి భాషాభివృద్ధిని అరికట్టి ఆ సంస్కృతభాషను ఒక నుసలిముద్దగా చేసింది. మార్పు ఒల్లదు. జీవితానికి క్రొంతిని అవిష్కరించుకొనదు. అంతా నిస్సహాయత, నిస్పృహ తాండవమాడినాయి.

ఆచార్య పీఠాలు, మతసంస్థలు సంస్కృతభాషను అభిమానించినవి. వేదాంతచర్చలు అందరకు తెలిసినభాషలో సలుప ఆనాటి జ్ఞానులు సమ్మతించలేదు. వారి వుపన్యాసాలుకూడా మామూలుభాషలో వెలువరించడానికి వారు సమ్మతించేవారుకారు. పాండిత్య ప్రకర్షను చూపడానికి అందరకు తెలియని భాషలోనికి వారు ప్రవేశించేవారు. ఈవిధంగా పాళీభాష, ప్రాంతీయభాష అధఃపతనం చెందినై.

తమాషా! ఖులాసా!

(3 వ పేజి తరువాయి)

యీరోజున సాధారణప్రజలెవ్వరూ మోటారులమీద తిరుగకూడదనిన్ని, పైనిరోద్యోగులు మాత్రమే పెట్రోలు ఉపయోగించవలెననిన్ని అక్కడి జర్మను అధికారులు ఉత్తరువు చేసారు. ఈ ఉత్తరువును ఉల్లంఘిస్తే ఉరితీస్తామంటున్నారు. పాడిపంటలతో తులతూగే రుమేనియా రాజ్యంలో పండిన పంట అంతా అక్కడి జర్మను అధికారుల జర్మనీకిరవాణాచేసి, రుమేనియాలోని ప్రజలకు ఆహారసామగ్రుల సప్లయి క్షీణింపజేస్తున్నారు. అటువంటి రుమేనియాలో యీ యుద్ధం రోజులలో యీ విఘ్నేశ్వరుడు ఉన్నట్లయితే, కడుపునిండా తిండిలేక ఎన్ని తిప్పలు పడేవాడో! అయినా వారి అమంగళంబ్రతిహతమగుగాక! మన అమంగళం ప్రతిహతమగుగాక! అయినా మన వినాయకుడు మనదేశంలో ఉండాలి. "వి" అంటేనే విజయం. వినాయక పూజచేస్తే మన కోరిక లీడేరి యీసంగ్రామంలోకూడా మనకే విజయం కలుగుతుంది. వినాయకవ్రత పూజాకల్పంలో కూడా ఆమాట స్పష్టంగా వ్రాశాడు. "సంగ్రామేసర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే"- సంగ్రామంలోను సర్వకార్యములందును విఘ్నములు కలుగనే కలగవు. మన "వి రోధు ల"కు కూడా "వి" ఉన్నదని అంటున్నారు. కాని, అది విజయ సంబంధమైన "వి" కాదు. అది వినాశహేతువైన "వి"కారము.

ఇంతకూ, అసలుసంగతి చెప్పనేలేదు. సంస్కృత భారతం రచించినప్పుడు వ్యాసులవారువిఘ్నేశ్వరుని సమస్తాగా ఏర్పాటు చేసికొనడం వల్లనే నిర్విఘ్నంగా ఏకధాటిని ఆ పురాణ గ్రంథరచన పూర్తి అయింది. అందుకు కారణం అది కాదని ఎవరూ అనలేదు. పోనీ, తెనుగులోకూడా రాజరాజనరేంద్రుని కాలంలో భారతరచన నన్నయభట్టుగారు మొదలు పెట్టినారు గదా. ఏకధాటిని పూర్తి చేసినారా? అది సభాపర్వములున్న అరణ్యపర్వంలో సగమున్ను తెనిగించి దివికేగినాడు. ఆయన వుయిలుకొగితేంలోకూడా దానిగతి ఏమికావలెనో స్మరించినట్లుగా లేదు. ఆయన ఆరీతిగా అర్థాంతరంగా వదలిపెట్టినదానిని తిక్కనసోమయాజిగారుసాగించారు. అరణ్యపర్వంలో మిగిలిపోయిన భాగం ఆయన శిష్యులుకోనవిడిచిపెట్టి, మిగిలిన 15 పర్వాలు తెనిగించారు. ఆయన అర్థాంతరంగా వదలిపెట్టిన దానిని, అనగా మధ్యలో విడిచిపెట్టిన అరణ్యపర్వ భాగాన్ని యెఱ్ఱన్నగారు తెనిగించారు. నన్నయ్య భట్టు క్రీస్తుశకము 1060 సం॥ వాడు. తిక్కన్న సుమారు 1260 సం॥ వాడు. చెదలవాడ ఎఱ్ఱన్న సుమారు 1360 సం॥ వాడు. ఇక లెక్క చూచుకోండి. 1060 సం॥ సుమారున ప్రారంభమైనపని 1360 సుమారున పూర్తి అయింది. తెనుగు భారతం పూర్తి అయ్యేసరికి 300 ఏండ్లు గతించాయి. 'నగచ్ఛేత్ బ్రాహ్మణత్రయం' అన్నారుగాని, "కావ్యం నకల్పయేత్ కవిత్రయం" అని చెప్పవలసింది. ముగ్గురు చేసినపని ముక్కచక్కలవుతుంది అంటారు. ఒక్కపనినే ముగ్గురుమూడుముక్కలుగా చెయ్యవలసి వస్తుంది. అటువంటి పని పూర్తిఅయ్యే సరికి మూడుశతాబ్దాలు, మూడు యుగాలు పట్టుతుంది. పని తీవ్ర తేరా అవుతుంది. ఇంతకూ తెనుగు భారతానికి ఇంత కాలకర్మం ఎందుకు పట్టిందిరా అని ఆలోచిస్తే నన్నయభట్టుగారు గణపతిని సుమాస్తాగా పెట్టుకోకుండా ఎవడో అనామకుడైన కమ్మరి గురవయ్యను ఏర్పాటు చేసుకోవడమే మూలకారణం.

ఆరోజులలో గణపతిఅనేపేరు గలవాడు ఆంధ్రదేశంలో లేనేలేడనిన్ని అందువల్ల గణనాగునిబదులుగా గురువాధుని సుమాస్తాగా నన్నయ్యగారు నియమించారని కొందరు పండితులు వాదించారు. కాని, ఆకాలంలో రాజరాజనరేంద్రుడనే ఉత్తర చోళరాజుకున్ను దక్షిణ చాళుక్యరాజులకున్ను సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి గనుక ఏ మద్రాసునుంచి అయినా ఒక గణేశయ్యరును సులభంగా పిలిపించి యుండవచ్చునని నా వాదన. ఎంత స్వల్పజీతం యిచ్చినా సుమాస్తా పనికి అయ్యగారు తప్పకుండా వచ్చేవాడు రామేశ్వరంనుంచి కాశీకి రమ్మన్నా, పరుగెత్తుకొని వచ్చేవాడు. వచ్చిన తర్వాత నైనా తెనుగు నేర్చుకొని ఆంధ్రదేశంలోని ఉద్యోగం మహాప్రసాదమని కండ్లకద్దుకొని చేసేవాడు. ఇచ్చేజీతం స్వల్పమయినా, పైన సంపాదించుకొనే ప్రయోజకత్వంగలవాడు, గోదావరీతీరమైన డెల్టాప్రాంతంలో రాజమహేంద్రవరంలో రాజరాజనరేంద్రుని ఆస్థానంలో నన్నయభట్టుగారికింది సుమాస్తాగా పనిచెయ్యడానికి నిరాక్షేపణగా వచ్చేవాడు. ఆకాలంలో ఎందరు ద్రావిడులు ఆ కోనసీమలో చిరకాపురులుగా చేరలేరు? కాని నన్నయ్యగారికి ఆ ఊహతో చలేదు. అందుకనే అన్ని విఘ్నాలతో తెనుగు భారతం 300 ఏండ్లకు, యీరోజున సాధారణప్రజలెవ్వరూ మోటారులమీద తిరుగకూడదనిన్ని, పైనిరోద్యోగులు మాత్రమే పెట్రోలు ఉపయోగించవలెననిన్ని అక్కడి జర్మను అధికారులు ఉత్తరువు చేసారు. ఈ ఉత్తరువును ఉల్లంఘిస్తే ఉరితీస్తామంటున్నారు. పాడిపంటలతో తులతూగే రుమేనియా రాజ్యంలో పండిన పంట అంతా అక్కడి జర్మను అధికారుల జర్మనీకిరవాణాచేసి, రుమేనియాలోని ప్రజలకు ఆహారసామగ్రుల సప్లయి క్షీణింపజేస్తున్నారు. అటువంటి రుమేనియాలో యీ యుద్ధం రోజులలో యీ విఘ్నేశ్వరుడు ఉన్నట్లయితే, కడుపునిండా తిండిలేక ఎన్ని తిప్పలు పడేవాడో! అయినా వారి అమంగళంబ్రతిహతమగుగాక! మన అమంగళం ప్రతిహతమగుగాక! అయినా మన వినాయకుడు మనదేశంలో ఉండాలి. "వి" అంటేనే విజయం. వినాయక పూజచేస్తే మన కోరిక లీడేరి యీసంగ్రామంలోకూడా మనకే విజయం కలుగుతుంది. వినాయకవ్రత పూజాకల్పంలో కూడా ఆమాట స్పష్టంగా వ్రాశాడు. "సంగ్రామేసర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే"- సంగ్రామంలోను సర్వకార్యములందును విఘ్నములు కలుగనే కలగవు. మన "వి రోధు ల"కు కూడా "వి" ఉన్నదని అంటున్నారు. కాని, అది విజయ సంబంధమైన "వి" కాదు. అది వినాశహేతువైన "వి"కారము.

ఇంతకూ, అసలుసంగతి చెప్పనేలేదు. సంస్కృత భారతం రచించినప్పుడు వ్యాసులవారువిఘ్నేశ్వరుని సమస్తాగా ఏర్పాటు చేసికొనడం వల్లనే నిర్విఘ్నంగా ఏకధాటిని ఆ పురాణ గ్రంథరచన పూర్తి అయింది. అందుకు కారణం అది కాదని ఎవరూ అనలేదు. పోనీ, తెనుగులోకూడా రాజరాజనరేంద్రుని కాలంలో భారతరచన నన్నయభట్టుగారు మొదలు పెట్టినారు గదా. ఏకధాటిని పూర్తి చేసినారా? అది సభాపర్వములున్న అరణ్యపర్వంలో సగమున్ను తెనిగించి దివికేగినాడు. ఆయన వుయిలుకొగితేంలోకూడా దానిగతి ఏమికావలెనో స్మరించినట్లుగా లేదు. ఆయన ఆరీతిగా అర్థాంతరంగా వదలిపెట్టినదానిని తిక్కనసోమయాజిగారుసాగించారు. అరణ్యపర్వంలో మిగిలిపోయిన భాగం ఆయన శిష్యులుకోనవిడిచిపెట్టి, మిగిలిన 15 పర్వాలు తెనిగించారు. ఆయన అర్థాంతరంగా వదలిపెట్టిన దానిని, అనగా మధ్యలో విడిచిపెట్టిన అరణ్యపర్వ భాగాన్ని యెఱ్ఱన్నగారు తెనిగించారు. నన్నయ్య భట్టు క్రీస్తుశకము 1060 సం॥ వాడు. తిక్కన్న సుమారు 1260 సం॥ వాడు. చెదలవాడ ఎఱ్ఱన్న సుమారు 1360 సం॥ వాడు. ఇక లెక్క చూచుకోండి. 1060 సం॥ సుమారున ప్రారంభమైనపని 1360 సుమారున పూర్తి అయింది. తెనుగు భారతం పూర్తి అయ్యేసరికి 300 ఏండ్లు గతించాయి. 'నగచ్ఛేత్ బ్రాహ్మణత్రయం' అన్నారుగాని, "కావ్యం నకల్పయేత్ కవిత్రయం" అని చెప్పవలసింది. ముగ్గురు చేసినపని ముక్కచక్కలవుతుంది అంటారు. ఒక్కపనినే ముగ్గురుమూడుముక్కలుగా చెయ్యవలసి వస్తుంది. అటువంటి పని పూర్తిఅయ్యే సరికి మూడుశతాబ్దాలు, మూడు యుగాలు పట్టుతుంది. పని తీవ్ర తేరా అవుతుంది. ఇంతకూ తెనుగు భారతానికి ఇంత కాలకర్మం ఎందుకు పట్టిందిరా అని ఆలోచిస్తే నన్నయభట్టుగారు గణపతిని సుమాస్తాగా పెట్టుకోకుండా ఎవడో అనామకుడైన కమ్మరి గురవయ్యను ఏర్పాటు చేసుకోవడమే మూలకారణం.

ఆరోజులలో గణపతిఅనేపేరు గలవాడు ఆంధ్రదేశంలో లేనేలేడనిన్ని అందువల్ల గణనాగునిబదులుగా గురువాధుని సుమాస్తాగా నన్నయ్యగారు నియమించారని కొందరు పండితులు వాదించారు. కాని, ఆకాలంలో రాజరాజనరేంద్రుడనే ఉత్తర చోళరాజుకున్ను దక్షిణ చాళుక్యరాజులకున్ను సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి గనుక ఏ మద్రాసునుంచి అయినా ఒక గణేశయ్యరును సులభంగా పిలిపించి యుండవచ్చునని నా వాదన. ఎంత స్వల్పజీతం యిచ్చినా సుమాస్తా పనికి అయ్యగారు తప్పకుండా వచ్చేవాడు రామేశ్వరంనుంచి కాశీకి రమ్మన్నా, పరుగెత్తుకొని వచ్చేవాడు. వచ్చిన తర్వాతనైనా తెనుగు నేర్చుకొని ఆంధ్రదేశంలోని ఉద్యోగం మహాప్రసాదమని కండ్లకద్దుకొని చేసేవాడు. ఇచ్చేజీతం స్వల్పమయినా, పైన సంపాదించుకొనే ప్రయోజకత్వంగలవాడు, గోదావరీతీరమైన డెల్టాప్రాంతంలో రాజమహేంద్రవరంలో రాజరాజనరేంద్రుని ఆస్థానంలో నన్నయభట్టుగారికింది సుమాస్తాగా పనిచెయ్యడానికి నిరాక్షేపణగా వచ్చేవాడు. ఆకాలంలో ఎందరు ద్రావిడులు ఆ కోనసీమలో చిరకాపురులుగా చేరలేరు? కాని నన్నయ్యగారికి ఆ ఊహతో చలేదు. అందుకనే అన్ని విఘ్నాలతో

(తరువాయి 3 వ పేజీలో)

తెనుగుతల్లి వ్యాసావళి

నదీహృదయమందలి దేవమందిరము

జొన్నలగడ్డ సత్యనారాయణగారు

పోలవరమున నాటినిశీథినీ సమయమున గోదావరీతీరమందే విసిసితిమి. ఇసుకతిన్నెలు మాపశయ్యలైనవి. మేలిమేడలలోని హంసతూలికాశయ్యలు పులినతలమందలి సైకతశయ్యలకు సరిరావు. మనమన్యనిర్మిత తల్పములు ప్రకృతిసీమంతినిచే నమర్చబడిన పానుపుల నేల పోలునను? విద్యుచ్ఛక్తివలన పరిచాలితమగు పీవన లేడ? ప్రకృతిహస్తము లందలివీవన లేడ? దివిజక్ష్మల్లోలిని గోదావరీ మతల్లి ప్రశాంత భావమున సమీపమునుండి ప్రవించుచున్నది. మలయపవనాంకురములు సరిల్లలామ హృదయమును తమయాటపందిరి గావించుకొని, చిరుతరగలను లేపినవి. పసిపాపల బుడిబుడినుడుపుల వడుపున, అవి తియ్యనిపలుకు లుచ్చరించుచున్నవి. కోటికోటి నాల్కలతో గోదావరీ జనయిత్రి మృదుమధురోక్తులతో మా కుపదేశపరంపరను ప్రసాదించుచుండెను. లెక్కలేని చుక్కలు మింటిపై వెలయుచు సౌందర్యసమృద్ధాసితమైన తమ మనంత సామ్రాజ్యమును మా కన్నుల కప్పగించినవి. ఒకవంకనుండి శైవలినీ సందేశము చెవులబడుచుండ, నలువలంకలనుండి వెలారు చల్లనిహిల్లోలము ఉల్లమునకు మృదుస్పర్శచే ననంతమైన హాయి నొసగుచుండ, చుక్కల చక్కందనముపై చూపులు ప్రాలుచుండ నంతరంగము శర్వరీ ప్రశాంత ముహూర్తమున పడయు పరితోష మెట్టిదై యుండునో పఠితలు గ్రహింతురుగాక! తారక లేడ? గోదావరి ఝరీతీర మేడ? అద్భుతమైన ఆలోకవేగము గని నక్షత్రాలోకము భువిని తీరు విశేష కాల మెరిగి, గణించితి మేని, చుక్కలకును మన నేలకును నడుమ నెలతమూరము కలదో తెలిసికొనగలము ఈదూర మనంతమైనదికదా! కాని నదీతీరమందలి సైకతకణములను చుక్కలును విశ్వ వలయములోనివే! ఈ యనంత విశ్వమున సర్వాంతర్యామియైయుండియు, దాని కవ్వల నిలిచి, తన యద్భుతసృష్టిగ్రథనమును అనుక్షణము అవలోకించుచు దాని నేలనాతి డెట్టిశక్తి మంతుడో! జగదీశుడు తన శక్తియందలి కొంతభాగమును మానవునకు ప్రసాదించినాడు. ఇసుకతిన్నెపై పన్నుండిన మా చూపునకును, అనంతదూరమున అనంతాకాశమున మిణుసుమిణుకుమను తారకను ఎట్టి సంయోగము లభించుచున్నదో! చూడ్కిపోవుచోటునకు చిత్తముకూడ పోవుచుండునుగదా! రెండింటికి నెట్టి యవార్య సంబంధములకలదో! ఈశ్వరమహిమను, మనస్వమహి

చెర్ల బేతిరెడ్డివంశము-పల్నాటి రాజ్యము

కొత్త భావయ్య చౌదరి

17-8-41 తేదీ ఆంధ్రపత్రికలో పిల్లలమర్రి రాజ్యపాలకుడగు రేచెర్ల బేతిరెడ్డి బేతాళరెడ్డి కొనినియు, నాబేతాళరెడ్డి వంశమునకు మూలపురుషుడు రెయ్యూరి పోలిరెడ్డి యనియు వ్రాయబడినది. ఈ వ్యాసమున బేతిరెడ్డి వంశమును గురించి తెలుసుకొందము.

పిల్లలమర్రి రాజ్యమును దాదాపు శా. శ. 1116 సం॥వరకును బేతిరెడ్డి పాలించి చనిపోగా, నా రాజ్యమును ఆతని తమ్ముడగు నామిరెడ్డి స్వాధీనములోనికి వచ్చియుండెను. శా. శ. 1124 సం॥లో నామిరెడ్డి తనయుడగు నాథదేవాళి ధరించి వ్రాయించిన శాసనమును బట్టి అప్పటి కాతని పాలనవచ్చినట్లు కన్పడుచున్నది. (1) కాకతీయ ప్రతాపరుద్రునికి సామంతుడుగా పాలించియుండెను. శా. శ. 1130 సం॥ నాటికి బేతిరెడ్డికి యుక్తవయస్సువచ్చిన మల్లారెడ్డియను కుమారుడున్నట్లు బేతిరెడ్డి భార్యయగు యెఱ్ఱక్క వ్రాయించిన శాసనము తెలుపుచున్నది గాని యేకారణమునవో ఆతనికి రాజ్యసంక్రమణము రాకుండగనే బేతిరెడ్డి తమ్ముడగు నామిరెడ్డికి సంక్రమించెను. ఈ యెఱ్ఱక్కభర్త మరణానంతరమే యీశాసనము వ్రాయించినట్లు కనుపడును. (2) ఇందు మల్లారెడ్డి పేరుమాత్రమేయున్నను, బేతిరెడ్డికి మల్లారెడ్డి యొకడే కుమారుడని యెచ్చటను లేదు. ఎందరుండిరో తెలియదు.

పల్నాటిలో వాగి అనుగురాజునకు మంత్రిగానుండిన రేచెర్ల దొడ్డనాయుడు గూడ రేచెర్ల బేతిరెడ్డికు మారుడని యీ పల్నాటి వీరచరిత్రలో వ్రాయబడినది. గార్ల శాసనములో నొక రేచెర్ల బేతిరెడ్డి యుదహరింపబడి, యాతనికుమారుడు బొప్పయయని వ్రాయబడినది (3) కాని యీ బేతిరెడ్డి యెవరి సామంతుడో యందు వ్రాయబడలేదు. గార్ల శాసనములోని బేతిరెడ్డియు, పిల్లలమర్రిబేతిరెడ్డియు నొకరైనను కాకపోయినను, పలనాటిలోని దొడ్డనాయనితండ్రి బేతిరెడ్డియు పిల్లలమర్రిలోని రేచెర్ల బేతిరెడ్డియు నొకరేయని యూహించుట కవకాశము గల్గుచున్నది. వెలుగోటివంశచరిత్రకారులు దీని నంగీకరించియున్నారు.

పిల్లలమర్రి బేతిరెడ్డి కుమారుడను దొడ్డనాయుడు పల్నాటిప్రభువగు అనుగురాజు చేతిదన రాజ్యమునకు రక్షించుకొనబడెను. దీనికి కారణము ఆతని కుండియున్న బేతిరెడ్డి పిల్లలమర్రిలో మిక్కిలి ప్రసిద్ధిగా రాజ్యమేలుటయు, ఆతనియొక్కయు, నాతనికుమార్లయొక్కయు బలపరాక్రమ శక్తిసామర్థ్యాదులు నెల్లడియై, అనుగురాజు చే ఆకర్షింపబడుటయు కారణములు గావచ్చును. అందుచే అనుగురాజు మంత్రిపదవికి పిలిచిన వెంటనే వచ్చిచేరిన రేచెర్లదొడ్డనాయుడు మనరేచెర్ల బేతిరెడ్డి కుమార్లలో మొదటివాడో లేక రెండవవాడో యని నిశ్చయింపవచ్చును.

కాకతీయ ప్రతాపరుద్రునివద్ద బేతిరెడ్డి పిల్లలమర్రి రాజ్యము పాలించు సామంతుడుగా నుండుటయు, ప్రతాపరుద్రుడు పలనాటియుద్ధమున వెయ్యి యశ్వములను బంపించినట్లు పల్నాటి వీరచరిత్రమున నుండుటను బట్టియు చూడగా, నీబేతిరెడ్డి వంశీకులు పల్నాటిలో మంత్రులగుటవల్ల, బేతిరెడ్డి యచటి విషయములను ప్రతాపరుద్రునికి విన్నవించుటవల్లనే, యుద్ధావ్యవసాయము లేకున్నను, బేతిరెడ్డి పైగలదైనను, చివరకు వారిపేర్లనైన ప్రస్తావకమునైన వ్రాయబడలేదు. పెద్దనాయని గురించిగానిదొడ్డనాయనిగురించిగాని బ్రహ్మనాయని గురించిగాని పల్నాటియుద్ధమును గురించిగాని యొక్కమాటైన నందు లేకపోవుట జూడగా వీరందరును బేతిరెడ్డి యను బేతాళరెడ్డి వంశీకులు కాకపోవుటవల్లనే అందు వీరినిగురించి వ్రాయబడలేదని నిశ్చయింపవచ్చును. కాని యీ చిక్కును తెలుసుకొనక పెలుగోటివారి వంశావళియును చరిత్రమును వ్రాసినవారు పల్నాటి వీరచరిత్రలోని పెద్దనాయడు బ్రహ్మనాయడు, సూర్నీడు, పేర్నీడు, మల్లనీడను వారిని బేతిరెడ్డి కుమార్లలో నొకరుగ నుమాయనగా నుమాయనికి కుమార్లుగా నుదాహరించిరి. బామానాయనికనేక కుమార్లున్నారనియు, నందు జన్నమనాయకు పుట్టినాయకులే మిక్కిలి ప్రసిద్ధులవారనియు మూలగ్రంథమునపలుగోటివారి వంశావళిలో నున్నమాట నిజమే గాని, పైనుడివిన పెద్దనాయకు బ్రహ్మనాయడుమున్నగు వారంతప్రసిద్ధులవారై యుండుటగా, వారిలో పేర్లైన నందు వ్రాయకుండుటవల్ల వారు బామానాయని కుమార్లు గారనియు బామానాయునికి మరికొందరు కుమార్లు పేరు యుండవచ్చుననియు దలంపవచ్చును. ఇంతకు పల్నాటిచరిత్రలో బామానాయని పేరుగూడ లేదు. పెద్దనాయడు, బ్రహ్మనాయడుమున్నగు వారు రేచెర్ల దొడ్డనాయని సంతతి (తి) గా నందు వ్రాయబడినది. వీరందరును బామానాయునికి బావమరదులుగానున్న బాగుండుటలోనివారేగాని బ్రహ్మనాయుడుగారని మూలగ్రంథమగు పెలుగోటివారి వంశావళిలో వారిపేర్లు లేకుండుటనుబట్టి గ్రహింపవచ్చును.

ఇదిగాక వీరందరు ప్రతాపరుద్రునికాలమువారేగాని గణపతిదేవునికాలమువారు గాదు. దీనిని బట్టి తేలిన దేమన, రేచెర్ల పిల్లలమర్రి బేతిరెడ్డియు, రేచెర్ల దొడ్డనాయనితండ్రియగు బేతిరెడ్డియు నొకరేయనియు, పిల్లలమర్రి బేతిరెడ్డి లేక బేతాళరెడ్డి సంతతివారికి వీరు మేనమామలవంశమువారనియు నిర్ణయమగుచున్నదిగాని వీరందరొక్కజాతివంశమువారనుటకు వీలు లేదు. బేతాళరెడ్డివంశమువారు గణపతిదేవునికాలమునుండి ప్రసిద్ధికి వచ్చిరి. బేతిరెడ్డివంశమువారు ప్రతాపరుద్రునికాలమువారనుచున్నారు.

చెనిరెడ్డి తండ్రియగు రెయ్యూరి పోలిరెడ్డికి పూర్వులపేర్లు బేతాళ చరిత్రలో గలవు. బేతాళ చరిత్రలో 'మూలపురుషుడు హేమాద్రిరెడ్డి తర్వాత విక్రమరెడ్డి, వీరభద్రారెడ్డి, మహీపతిరెడ్డి, ముక్కంటిరెడ్డి, రామలింగారెడ్డి, నుంతిరాజు(ఇతడు బేతాళరెడ్డి ప్రపితామహుడట) అనువారున్నారు. (6) పద్మనాయక చరిత్రలో తర్వాతి పురుషుడు గాబోలు ఆదిజగన్నాథరావు అనియున్నది. వీరికీరేచెర్ల బేతిరెడ్డిపూర్వకులకు సామ్యమే లేదు. బేతిరెడ్డివంశమునకు మూలపురుషుడు రేచెర్ల బమ్మిరెడ్డి తర్వాత ముచ్చుకాట, కామసేనాపతులు వచ్చిరి. కామిరెడ్డి కుమారుడే బేతిరెడ్డి, పోలిరెడ్డి కుమారుడు చెనిరెడ్డి లేక బేతాళరెడ్డి. ఈ భేదము సులభముగా గుర్తింపవచ్చును. మొత్తముమీద నీ రెండు వంశములలోను, చెనిరెడ్డి లేక బేతాళరెడ్డి వంశమువారు నేటి వెంకటగిరి మున్నగు సంస్థానములవారికిపూర్వీకులనియు దక్కినవారనగా బేతిరెడ్డివంశమువారు (పిల్లలమర్రిలోనివారును, పలనాటిలోనివారును) వారికి బంధువర్గములోనివారనియు నిప్పటికి వెలువడిన శాసనములను బట్టియు, వెలుగోటివారి వంశావళి (మూలగ్రంథము) పలనాటివీరచరిత్రమున్నగు గ్రంథములనుబట్టియు స్పష్టపడుచున్నది. పలనాటిలోని బేతిరెడ్డివంశమువారిలో చాలవరకు పల్నాటి యుద్ధమున చనిపోయినందున, వారివంశము లింకనులిచియున్నదియు లేనిదియు చెప్పజాలము. వెలుగోటివారివంశవృక్షము పైవిమయముల ప్రకారము సంస్కరింపదగినదని మాత్రము చెప్పదగినది.

ఆధారములు

1. తెలింగానాశాసనములు పుటలు 26 - 31
2. డిట్టో 31 - 37
3. డిట్టో 161, 162
4. వెలుగోటివారి వంశావళి (Madras University Publication)
5. పలనాటి వీరచరిత్రము (శ్రీనాథ కవి రచితము)
6. ఆంధ్రచరిత్ర విమర్శము పుట 52

వెలుగోటివారి వంశ చరిత్రము ఉపోద్ఘాతము పుట 4

(3- వ పేజీ తరువాయి)

డానికి ఆర్థికభూయిష్ఠవహారాలు అనుకున్నట్టు నెరవేరడానికి అవకాశం ఏర్పడవచ్చు. ఓర్పు, శాంతి ఇతరులను ఆకర్షిస్తై. 1, 2 తేదీలలో కొనివారు కూడా మీపై అనుగ్రహం చూపుతారు, నూతనయత్నానికి ఆ తేదీలు అనుకూలం.

మీనరాశి

(పూర్వాభాద్ర 4 పాదం. ఉత్తరాభాద్ర రేవతి).

ఈవారంలో 4-5 తేదీలదాకా-ఆరోగ్య ఆర్థికపరిస్థితులలో ఏమీమార్పు యుండదు. ఉద్యోగవ్యాపారాలను సక్రమంగా జరుపుకుంటారు. భార్యాబిడ్డల ఆరోగ్యం బాగా యుంటుంది. కానిమిత్రులతో కూడా మాట్లాడేటప్పుడు వారిలోపాలను ఎన్నవద్దు. 6 నుండి ఆరోగ్యభంగానికి, డబ్బువెలామణి తగ్గడానికి, మిత్రులతో వాదాటు కలుగకపోడానికి వీలున్నది. 7 తేది అనవసర ఉద్రేకానికి లోనుకావచ్చు. 2 3 తేదీలలో నూతనయత్నం 6-7లలో విశ్రాంతి మంచిది

నదీహృదయమందలి దేవమందిరము

(4 వ పేజీ తరువాయి)

పాటున మాపరు లెరుంగుదురు. వివిధరాగరంతితదృశ్యములకు వియత్తల రంగము శేలనాటగుమై వెలయును! సృష్టికర్త ఎట్టినాట కకర్తగదో! ఎట్టి పాత్రధారియో! ఎట్టి చిత్రకారుడో! ఎట్టి శేలనాచతురుడో! సృష్టిమహాత్త్వమునకు ప్రదర్శనాంగణమైన వియత్తల మెట్టి ప్రబోధములచే మన హృదయములను దనుపడు?

ఆకాశోదయము కనువిశేషము చాల దూరము సాగివచ్చితిమి. ప్రాగ్దిశపై తళుక్కుమనుచు అరుణకాంతి అల్లనల్లన నదృశ్యమగుచు అపరంబ్రభాతము తాలూనుచుండెను. దిక్కులన్నిటిలో పూర్వదిక్కు మహిమ మీపేతైనది. అది కాంతు తీను కన్నతల్లికదా!

వర్షయోగము

సెప్టెంబరు 2 నుండి 8 లోగా కుంభవర్షము కురియును

జ్యోతిషశ్రేష్ఠ, విద్వాన్, సిద్ధాంతి శ్రీ తొగర్చేటి భాస్కరశాస్త్రిగారు ఆదివారి నుంచి యిట్లు వ్రాయుచున్నారు:—

ప్రతియొకరును వర్షమువచ్చునా? యని ప్రశ్నించుచున్నారు. వర్షములేక దేశమల్లాడిపోవుచున్నది. ఏటేట క్షామబాధతో కష్టమనుభవించుచున్న ఈ రాయలసీమయం దింతవరకు వర్షములేక భూమిలో విత్తనములేక రైతులు అల్లాడిపోవుచున్నారు.

పుబ్బకార్తె 2 వ పాదమునుండి 4 వ పాదమువరకు జలచంద్రయోగము లుండుటవలన తప్పక వర్షమువచ్చునని చెప్పవచ్చును.

అనగా సెప్టంబరు 2 వ తేదీనుండి 8 వ తేదీలోపల కుంభవర్షములు గురియును. శ్లో. "జలరాశి గతే చంద్రే

జామిత్రే నవ పంచమే,
అర్కసూనుః భృశవైవ
కుర్యా దేకార్ణవం జగత్".

అను నీ సుయోగము ఉండుటవలన కుజస్తంభనాది వర్షప్రతిబంధక దోషంబు లెన్నియున్నను పైతేదీలయందు తప్పక సువృష్టి కలుగవచ్చునని శాస్త్రప్రమాణముచే నిర్ణయింపబడినది.

అయినను ఇట్టి సువృష్టిసుయోగదినముల యందు, వరుణజప, బుమ్మశృంగజప, సహస్రఘటాభిషేక, విరాటపర్వపారాయణాది వేదోక్తసత్కార్యముల జేసిన శీఘ్రఫలాధికారియగును.

తరంగిణిపై తేలియాడువారి యానముపై తరణికాంతి తళుక్కుత్తినది. మా సమ్ముఖమున సముజ్జ్వలమైన దృశ్యము గోచరించినది. ప్రశాంతమానసమున తలగూపు మహోన్నతభావమువలె నదీ హృదయమున నొకదేవమందిరము కానంబడినది. ఆలోకస్నాతుడైన దేవతివలె" తపఃఫలంబున నద్భుతతేజస్వియైన ఋషిచంద్రునిచందమున, కవిభావనమున నుదయించిన సద్గుణ సందీప్తపాత్రము పగిది, మునిసింహుని మనశ్చక్షుస్సమక్షమున సాక్షాత్కరించు దివ్యమూర్తి లీల ప్రభాత ప్రభాకరాలోక ప్రదీప్తమై ఆ దేవాలయము విలసిల్లునది. కనకకాంతిధాతమై, కనదురుద్యుతుల నలువలకల వెలయించుచు, విశిష్టల శైవలినీ హృదయదర్పణమున ముకురమున నిజాననము నవలోకించి మరిమరియు మురియు హేమాంగిని కైవడి) నాత్మ ప్రతిబింబమును విలోకించి మందిరము మధుమందున ట్లగపడినది. వస్తువుకంటె వస్తుప్రతిఫలము ఘనతర సౌందర్యమున విలసిల్లును. ఆలయమును, ఆలయప్రతిబింబమును తమ సంయుక్తశోభతో నెలయుచు దివినుండి అనిమేషలోచనములతో నిలోకించు దినకరుని కన్నులకు పయితము మిరుమిట్లు గొలుపుచున్నవి. గభస్తిమయూఖములనుండి నిలింపులు అమందిరమహిమ నవలోకించుటకై యవతరించుచున్న ట్లూహించితిని. ఆహా! స్వర్ణచ్ఛటాసముద్భాసితమై రూపుదాల్చిన కవి స్వప్నమట్లు విలసిల్లు ఆయాలయసౌందర్యము అనిర్వచనీయమై నదికదా!

ఈ దృశ్యదృశ్య మొకటి నాకు గంగానదియందు గోచరించినది. గంగాగోదావరులనుసరించి విశేషదూరము పయనించు భాగ్యము నాకలవడిన ముహూర్తములందు భవ్యభారతసంస్కృతికిఆకర్షలినీమతల్లులు ప్రసాదించిన భావవిభూతి యెట్టిదో గ్రహింపజాలితిని. గోదావరి అక్కమనియు, గంగచెల్లెలనియు మనమనీషులు నాకొనుచుందురు. రెండును సురధునులను ప్రశస్తిని పడసినవి. వానిగుణగణములందును, పదార్థాశయపరంపరయందును పెక్కుపోలికలుకలవు. మనులును, కవులును ఈసరిల్లలామలను సేవించితరించిరి. ఒకులుసవలసిన తరణోపాయముల నాతరంగిణులచెంత నెలకొలిపిరి.

భవ్యభావప్రబోధకములైన గురుకులములును, ఆశ్రమములును, కళాపరిషత్తులును, దేవాలయములును మనసీమలో సౌందర్యసంశోభితస్థానములందు నెలకొనుటకు కారణముకలదు. ప్రవక్తలును, మతాచార్యులును కళోపాసకులును, ముముక్షువులును, ముక్తిదూతలును, విజ్ఞాన విహారులును సౌందర్యోపాసకులే! ఆనందవ్రతులే! ఆయుపాసనమును, ఈ వ్రతమును సౌందర్యసందీప్తప్రదేశములందు నుపాధ్యములగును. ఆంతరంగిక సౌందర్య విజృంభణమునకు బాహ్య సౌందర్యము నిమిత్తమగును. ప్రశాంతమునకును, మనధ్యాన నిదిధ్యాసన ప్రార్థనములకును అవార్యమైన భావబాంధవ్య మున్నట్లు సౌందర్యమునకును, ప్రశాంతమునకును అనివార్యమై ఆంతరంగికమైన చుట్టరికముకలదు. కావున ధ్యానమననములకు సౌందర్యము సముచిత పీఠస్థలియగును. అనంతకాలము ప్రభాకలికులై వెలయుభావములు దీని సంయోగమున నుదయించును. కాన భావోపాసనమునకై తపించువారును, ఈ యుపాసనమున ముక్తిముక్తాఫలముల నందు జిజ్ఞాసువులకు వానిని ప్రసాదింపనువిద్వల్లురువారును పూర్వోక్త పీఠస్థలి నాశ్రయించుచుందురు. ఈ పీఠస్థలము విజ్ఞానపీఠమగుటయే కాక సౌందర్యపీఠమగుటకు కారణము కలదు. ప్రతాపరుద్రునికాలము వారేగాని గణపతిదేవునికాలమువారు గాదు. దీనిని బట్టి తేలిన దేమన, రేచెర్ల పిల్లలమర్రి బేతిరెడ్డియు, రేచెర్ల దొడ్డనాయనితండ్రియగు బేతిరెడ్డియు నొకరేయనియు, పిల్లలమర్రి బేతిరెడ్డి లేక బేతాళరెడ్డి సంతతివారికి వీరు మేనమామలవంశమువారనియు నిర్ణయమగుచున్నదిగాని వీరందరొక్కజాతివంశమువారనుటకు వీలు లేదు. బేతాళరెడ్డివంశమువారు గణపతిదేవునికాలమునుండి ప్రసిద్ధికి వచ్చిరి. బేతిరెడ్డివంశమువారు ప్రతాపరుద్రునికాలమువారనుచున్నారు.

చెనిరెడ్డి తండ్రియగు రెయ్యూరి పోలిరెడ్డికి పూర్వులపేర్లు బేతాళ చరిత్రలో గలవు. బేతాళ చరిత్రలో 'మూలపురుషుడు హేమాద్రిరెడ్డి తర్వాత విక్రమరెడ్డి, వీరభద్రారెడ్డి, మహీపతిరెడ్డి, ముక్కంటిరెడ్డి, రామలింగారెడ్డి, నుంతిరాజు(ఇతడు బేతాళరెడ్డి ప్రపితామహుడట) అనువారున్నారు. (6) పద్మనాయక చరిత్రలో తర్వాతి పురుషుడు గాబోలు ఆదిజగన్నాథరావు అనియున్నది. వీరికీరేచెర్ల బేతిరెడ్డిపూర్వకులకు సామ్యమే లేదు. బేతిరెడ్డివంశమునకు మూలపురుషుడు రేచెర్ల బమ్మిరెడ్డి తర్వాత ముచ్చుకాట, కామసేనాపతులు వచ్చిరి. కామిరెడ్డి కుమారుడే బేతిరెడ్డి, పోలిరెడ్డి కుమారుడు చెనిరెడ్డి లేక బేతాళరెడ్డి. ఈ భేదము సులభముగా గుర్తింపవచ్చును. మొత్తముమీద నీ రెండు వంశములలోను, చెనిరెడ్డి లేక బేతాళరెడ్డి వంశమువారు నేటి వెంకటగిరి మున్నగు సంస్థానములవారికిపూర్వీకులనియు దక్కినవారనగా బేతిరెడ్డివంశమువారు (పిల్లలమర్రిలోనివారును, పలనాటిలోనివారును) వారికి బంధువర్గములోనివారనియు నిప్పటికి వెలువడిన శాసనములను బట్టియు, వెలుగోటివారి వంశావళి (మూలగ్రంథము) పలనాటివీరచరిత్రమున్నగు గ్రంథములనుబట్టియు స్పష్టపడుచున్నది. పలనాటిలోని బేతిరెడ్డివంశమువారిలో చాలవరకు పల్నాటి యుద్ధమున చనిపోయినందున, వారివంశము లింకనులిచియున్నదియు లేనిదియు చెప్పజాలము. వెలుగోటివారివంశవృక్షము పైవిమయముల ప్రకారము సంస్కరింపదగినదని మాత్రము చెప్పదగినది.

ఆధారములు

1. తెలింగానాశాసనములు పుటలు 26 - 31
2. డిట్టో 31 - 37
3. డిట్టో 161, 162
4. వెలుగోటివారి వంశావళి (Madras University Publication)
5. పలనాటి వీరచరిత్రము (శ్రీనాథ కవి రచితము)
6. ఆంధ్రచరిత్ర విమర్శము పుట 52

వెలుగోటివారి వంశ చరిత్రము ఉపోద్ఘాతము పుట 4

కర్నూలు జిల్లాలో దోపిళ్లు

ఆకలిబాధ భరింపలేక పాటకజనం చేయుచున్న కార్యములు

అంగడివానిచేతులు కాళ్లు కట్టి ధాన్యము దోపిడిచేయుట

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, ఆగస్టు 29:—

సకాలమునకు వర్షములు లేనందువల్లను, పాటకజనులకు పూలీలు దొరకనందువల్లను పల్లాలలో అచ్చటచ్చట ఆహారవస్తువులకొరకు పెనుకులాటల జరుగుచున్నట్లు సమాచారములు వచ్చుచున్నవి. ప్రజలకు చాలినంత తిండిలేనందున పాటకజనం పట్టపగలే దోపిడి తనమునకుపూనుకొనుట సంభవించుచున్నది.

చేతులుకాళ్లుకట్టి దోపిడిచేయుట

కర్నూలు పట్టణమునకు 10 మైళ్లు దూరములోనున్న ఉల్చాలా గ్రామములో నెలరోజులు క్రిందట నేకూలిజనులు తిండిలేనందున గ్రామపెద్దలు 150 సంచుల జొన్నలను వారికి పంచిపెట్టియుంచిరి. సదరు జొన్నలు గతమంగళవారంతో అయిపోయినందున తమకు కావలసిన జొన్నలను మరల పంచిపెట్టమని 300మంది ఆకలిబాధతోనున్న ప్రజలు గ్రామపెద్దలకు కోరుకున్నందున బజారులో 1 సేరు జొన్నలు దొరుకుట కష్టముగా నున్నదనియు ప్రజలలో పెనుకులాట సంభవించుచున్నది. పడి రూ 0-2-3 వంతున అమ్ముచు వర్తకులు లాభములు పొందుచున్నారు.

మంగళాపురం హత్య కేసులో శిక్షలు

పాలకొండ, ఆగస్టు 28:—

పాలకొండ తాలూకా మంగళాపురము గ్రామ పంచాయితీబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ జల్లు అప్పలస్వామి నాయుడుగారి హత్యకేసును స్థానిక స్టేషనరీ సబుమాజస్ట్రీటు శ్రీ టి. రామనారాయణరావుగారు విచారణచేసి, శ్రీ కరణము సోమినాయుడు, కరణము జగ్గనాయుడు, జల్లు చిన్నంనాయుడు గార్లపై నేరములు మోపి సెషన్సుకు కమిటు చేసియుండిరి. విశాఖపట్టణము జిల్లాసెషన్సు కోర్టులో విచారణ జరిగి యీనెల 25 తేదీ తీర్పుచెప్పబడెను. కరణము జగ్గనాయుడుగారిని విడిచి మిగతా యిరువురకు ఒక్కొక్కరికి 3 వత్సరములు కఠినశిక్ష విధించుచు సెషన్సుజడ్జిగారు తీర్పునిచ్చిరి. (స్వ. వి.)

స్థలమై, కళాపీఠస్థలమై, సభ్యతాపీఠస్థలమై, పార్వతోముఖ మానవకల్యాణ పీఠస్థలమై విలసిల్లును. సహస్రాబ్దులు భారతభూమి ఇట్టి పీఠస్థలమై వెలసి బహుసీసుల దృక్కుల నాకర్షించి, ప్రపంచ వైజ్ఞానిక యాత్రికుల రంగస్థలమై యొప్పినది.

పవిత్రమైన ఆంధ్రసీమ ఇట్టిస్థల మేయనియు, మహోమహిమోపేతమై ఇది విలసిల్లినదియనియు రూఢిచేయుట ఈ వ్యాసరచనమందలి నా ప్రధానాశయ మని పాఠక మహాశయులతో మనవిచేయుచున్నాను.

మదరాసు రేడియో

(2-9-1941)

మదరాసు స్టేషను

(బి. యు. యం. 211 మీటర్లు) 41.27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. గ్రామఫోను రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీమతి కే. గోమతి దేవి (గాత్రం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నము: 1-30 గం. ఆంగ్లమునవార్తలు. 1-35 గం. కళాశాలలకై ప్రసారం 2-0 గం. తమిళమునవార్తలు 2-5 గం. తెలుగువార్తలు. 2-10 గం. శ్రీమతి కే. గోమతి దేవి (గాత్రం) 2-40 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లల విద్యావిషయిక ప్రసారం (తెలుగు) 4-30 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 5-0 గం. శ్రీమతి యం. జ్ఞానాంబాళ్ (గాత్రం) 5-45 గం. గ్రామఫోను రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ యస్. రామయ్యరు (మురళి) 6-30 గం. జంత్రసమ్మేళనం. 6-45 గం. తమిళవాటిక. 7-10 గం. కన్నాంబ రికార్డు. 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ ఆలత్తూరు సోదరులు(గాత్రం) 9-0 గం. బర్లినువార్తల విమర్శ - డా॥ ఏ కృష్ణస్వామి. 9-15 గం. స్థానిక వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం) 10-0 గం. నుండి 60.98 మీటర్లలో వలె. 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయంకాలము 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-5 గం. గ్రామాయిలకై ప్రసారం(తెలుగు) 6-30 గం. మళియాళంలో వార్తలు. 6-40 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీమతి యం. జ్ఞానాంబాళ్ (గాత్రం) 10-0 గం. వాద్యసంగీతపు రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1.వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయము: 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ యల్. వెంకటసుబ్బయ్యరు (వీణ) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2.వ ప్రసారము. మధ్యాహ్న: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ టి. యన్. కట్టిలింగంపిళ్లై (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముగింపు.

3.వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం శ్రీ యల్. వెంకటసుబ్బయ్యరు (వీణ) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ టి. యన్. కట్టిలింగంపిళ్లై (గాత్రం) 6-30 గం. గ్రామాయిలకై ప్రసారం. 7-0 గం. మన యుద్ధసహాయంగూర్చి ప్రసారం. 7-15 గం. తమిళవాటిక. 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమునవార్తలు. 7-50 గం. మదరాసులో వలె. 9-15 గం. గ్రామఫోను రికార్డులు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ బి. బి. సి. ప్రసారం. 10-0 గం. ముగింపు.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఆగస్టు 31:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం చురుకుగా నుండెను. జూట్లు, నారమరలు, దూది, తేయాకు ముఖ్యమగు మిశ్రమవాటాల వెలలు స్థిరంగా నుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నూర్పులేకుండెను.

కొలంబో రబ్బరు

కొలంబో, ఆగస్టు 30

నేడు రబ్బరువెల చాప 55½ క్రేప్ 57 సెంట్లు.

నిన్నటి ముగింపు వెలలు అవే.

సింహళపు పంటలు

కొచ్చెర (బాగవ 1-8)	రూ॥	33,75
కొచ్చెరనూనె తెల్లది (యఫ్. ఫీ బి టన్ను 1-8)	రూ.	290/00

(నామకం) (అ. ప్రే.)

బొంబాయిపంటలు

బొంబాయి, ఆగస్టు 30:—

గోధుమలు	(సెప్టెం)	రూ. 4 15-6
అవిసెనింజలు	(సెప్టెం)	6-9-6
వేరుసెనగలు	(సెప్టెం)	49 2 0

(అ. ప్రే.)

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను మారకము

లండను, ఆగస్టు 30:—

	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02 1/2
టు	4 03½	4 03½
,, మాడ్రిడ్	40.50	40.50
,, మాంట్రియల్	4 43/4 47	4.43/4 47
,, బరకాకు	17.30/17.40	17.30/17.40
,, బొంబాయి(కొ)	1/5-15/16	1/5-15/16
,, బొంబాయి (వి)	1/6	1/6

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఆగస్టు 30:—

	శుక్రవారము క్లోజింగు	శనివారము క్లోజింగు
అక్టోబరు	16.84/16.84	16.99/17.00
డిసంబరు	17.03/17.04	17.16 17.17
జనవరి 1942	17.05/17.05	17.2 /17.20
మార్చి	17.18/17.18	17.39/17 42
మే	17.25/17.25	17.45/17.48
జూలై	17.20/17.20	17.40/17.40
మధ్యరకము హాజరు	17.42	17.57
October (Highest)	17.00 at	12.00
,, (Lowest)	16.81 at	10.32

న్యూయార్కు మారకం

న్యూయార్కు, ఆగస్టు 30:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు లండను మీద	4.03½	4.03½

బొంబాయి మార్కెట్లు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఆగస్టు 30:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో యీవారాలి ధరలు మందముగానుండెను. వ్యాపారస్థులు జాగ్రత్తలో పరిస్థితిని గమనించుచుండిరి. వీరంలేక తాతా స్టీలు వెల తగ్గెను. మిల్లువాటాలు వ్యాపారం కూడా మందంగానుండెను. 3½% జి. పి మార్పులేకుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

23/4% బుణము 97/12, 3% బుణము 1941 100/2, 3% 1951/54 99/13, 3% 1963-65 95/1, 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 96/0, 3½% బుణము 1947,50 103/4, 4% 1945 104/0, 4% బుణపత్రం 1960-70 110/8, 4½% 1955-60 113/14, 5% 1945-55 111/6, 3% 1946 102/2,

మిల్లులు వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 326/4, బొంబాయి కలంకారి 110/-, సెంట్రల్ ఇండియా 359/8, సెంచరీ 505/, కొలాబా 205/-, గోకాక్ 234/8, ఇండియన్ బ్లీచింగ్ 136/-, కోహినూర్ 478/8, సోనిక్సు 330/-, షోలాపూరు 382 /-, సింప్లెక్సు 187/8, స్వదేశి 359/8, విష్ణుమిల్లు దూది 1360/0,

మిశ్రమములు

ఆల్కాక్ 580/-, బిలాపూర్ షుగర్ 227/0, బొంబాయి, బర్మా 485/, బొంబాయి బర్మా (కొత్తది) 165/-, బొంబాయి స్టీం 340/0, బొంబాయి టెలిఫోన్ 8 /8, బొంబాయిట్రామ్ 157/8, బ్రిటిష్ బర్మా పెట్రోల్ 3 4-6, సింధియా స్టీం 21/11, శివరాజ్‌పూరు 31/8, ఆంధ్రవల్లి 1721/4, తాతా పవర్ 1747/8, తాతా హైడ్రో 191/8, తాతా స్టీల్ (పెద్దది) 2016/4, తాతా (ఆర్డినరీ) 374/-, ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్ 113/-, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ 32/10, బర్మా కార్పొరేషన్ 4/6, ఇండియన్ కాపర్ 2/1/6, ఎలెక్ట్రిక్ అజ్మీరు 12/9, బొంబాయి సుబర్బను 187/8,

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని

లెనినుగ్రాడుచుట్టు విమానయుద్ధము

ఫిన్నులు వీపూరీని, జర్మనులు టాలినును పట్టుకొంటి మనుట

ఒడెస్సాపౌరుల కృతనిశ్చయము

అన్నిరంగములందును భీకరయుద్ధము

లండను, ఆగస్టు 31:—

తూర్పురంగమునుంచి యిప్పుడే వచ్చిన వార్తలలో, ఉత్తరరంగమున లెనినుగ్రాడు ప్రధానస్థానముగా తీవ్రయుద్ధము జరుగుచున్నట్లుకలదు. లెనినుగ్రాడుకు ఉత్తరముగా నున్న విభాగమును ఫిన్నులు పట్టుకొంటిమనుచున్నారు. కాని రష్యనులు యీవిజయమును నొప్పుకొనుటలేదు. రష్యా ప్రకటన శాఖాధికారిలో బోవిస్కీగారు నిన్నరాత్రి తమకు టాలిరువార్త లెలియలేదనిరి.

రష్యా ప్రకటనలో నిన్నటంతయు అన్నిరంగములందును తీవ్రయుద్ధము జరిగినట్లు గలదు లెనినుగ్రాడు చుట్టును విమానయుద్ధము జరిగినట్లును అందుకలదు. మధ్యరంగములో జర్మనులు స్మాలెన్స్కుకు తూర్పుగా పోరు సంకించిరి గాని పూర్తిగా నిరోధింపబడిరి. ఈ ప్రదేశములో జడివాన కురియుచున్నది. యుక్రేనులో ఒడెస్సా ప్రాంతస్థితి శాంతముగ నున్నట్లు తెలియుచున్నది. ఒడెస్సావాస్తవ్యులు తుదివరకు కృతనిశ్చయులై ఉన్నారని ఒక విలేఖరి వ్రాయుచున్నాడు. ప్రజలు యేమాత్రమును భీతిపడలేదు.

మాస్కో, ఆగస్టు 30:—

నేడు (శనివారము) యుద్ధరంగము లన్నిటియందును ఘోరయుద్ధము జరిగెనని అర్ధరాత్రి సమయమున గానింపబడిన సోవియటు ప్రకటన తెలుపుచున్నది. ఆగస్టు 27 తారీఖున 41 విమానములు గాక 66 విమానములు పడగొట్టబడెనని యిప్పుడు తెలియుచున్నది. ఆగస్టు 28 తారీఖున 29 జర్మను విమానములు నాశము చేయబడెను.

శుక్రవారము రాత్రి యుద్ధరంగము లన్నిటియందును ఘోరయుద్ధము జరిగినట్లు రష్యా వారి మధ్యాహ్న సమయప్రకటన తెలుపుచున్నది.

గోమెలు దాటి 40 మైళ్లు వెళ్లినట్లు జర్మనులు ప్రకటించిరి

లండన్, ఆగస్టు 30:—

మధ్యరంగములో గోమెలుదాటి 40 మైళ్లు ముందుకు జెరినట్లు జర్మనులు చెప్పుచున్నారు. వీపరులో కీవువంచకును, కార్కోవు పారిశ్రామిక ప్రాంతమునకును యిది ఉపద్రవము కలిగింపవచ్చును. జర్మనులింకను కార్కోవుకు 60 మైళ్లదూరమున నున్నారు. జర్మనుల పురోగమనము నీపరుతూర్పుతీరము వద్దనున్ను మార్షల్ బుడెన్నీ సేవల వెనుకభాగమునకు చాల ఉపద్రవము కలిగింపవచ్చును.

ఫిన్నులు వీపురిని పట్టుకొనుట

బర్లిను, ఆగస్టు 30:—

ఫిన్లెండు సైనికాధికారులు ఈ క్రింది ప్రకటనము గానించినట్లు అసోషియటెడ్ జర్మన్ న్యూస్ ఏజన్సీ తెలుపుచున్నది:—

"నేడు ఉదయము మన సైనికులు వీపురిలోనికి చుట్టుకొనిపోయిరి. వీపురికి రేలియను ఇష్టమసుమీద నున్న ముఖ్యపట్టణము.

హిట్లరు అభినందనములు

వీపురిని ఫిన్నులు పట్టుకొన్నందుకుగాను హిట్లరు ఫిన్లెండు అధ్యక్షునికిని, ఫిన్నిష్ సేనానాయకునను ఫీల్డుమార్షల్ మానర్‌హీముగారికిని అభినందన సందేశములు పంపియున్నాడు ఫీల్డుమార్షల్ మానర్‌హీముకు ఐరన్ క్రాసు ప్రసాదింపబడునని గూడ హిట్లరు ప్రకటించియున్నాడు.

ఫిన్నులు యుద్ధమును ఆపివేసెదరా?

స్టాకుహోమ్, ఆగస్టు 30:—

సంధిచేసుకొను విషయమై ఫిన్లెండు ఆయుత్తపడుచుండెనని విదేశములలో ప్రచురింపబడిన వార్తలను ఫిన్లెండు వార్తకాదనుచున్నను, ఫిన్లెండు పత్రిక యగు 'సావో' ఈ క్రింది విధముగా వ్రాయుచున్నది:—ఇదివరకు ఫిన్లెండు కూడిన దేశములో రష్యనులు తొంతభాగమును కలుపుకొనిరి. ఆ దేశమునుండి రష్యావారిని పోరాడోలగానే ఫిన్లెండు యుద్ధము నాపవచ్చును. సాహోపత్రిక మధ్యఫిన్లెండులోని కూడియో ఆను పోట ప్రచురింపబడుచున్నది.

జర్మనులు త్వరగా ముందుకుపోవుటలేదు

ఆనలిస్టు ఈ క్రింది విధముగా వ్రాయుచున్నాడు.—

తాము ఏ పట్టణములు పట్టుకొనినది జర్మనుల ప్రకటనలోగాని, రష్యనుల ప్రకటనలోగాని లేదు ఇంగువలన యుద్ధము మందముగా నున్నట్లు తలపగూడదు. రెండు పక్షముల వారును భీకరయుద్ధములో చిక్కుకొనియున్న సమయమున సునిశితమగు స్థితిపై వివరించుట అసమంజసమని రెండు పక్షములవారును స్థలములపేర్లను తెలుపలేదని తలపవలెను మాస్కోవైపుగా ముందుకు పోవులకు జర్మనులు గావించుచు ప్రయత్నమును ప్రతిఘటించుటకు జనరల్ కోనిగ్ 15 గోమెలు నుండి యుద్ధముచేయుచున్న గోమెలుప్రాంతమున జరుగుచున్న విషయములపై నిశ్చితమగు వార్తలు రాలేదు. కాని జర్మనులు అసలు ముందుకు పోవుచున్నారో చాల మెల్లగా ముందుకుపోవుచున్నట్లు కడపటి వార్తల వలన తెలియుచున్నది. కీవువంచను చేరుచేయుటకు జర్మనులు గోమెలు ప్రాంతమున ప్రయత్నించుచున్నట్లు తోచును. జర్మనులు కార్కోవు చేరగలుగునో నీపరు తూర్పు నమున్న రష్యా సేనలకు రష్యావారు సరఫరాలు పంపుట చాల కష్టమగును. తాము టాలిన్, బాల్టిసోకిలను పట్టుకొంటిమని జర్మనులు చెప్పినమాట నిజమైనను లెనినుగ్రాడుకు, క్రోన్‌స్టాడ్‌కును ఉపద్రవము వాటిల్లదు. 30 మైళ్లు వెడల్పుగల గల్ఫు ఆఫ్ ఫిన్‌లాండులో సోవియటు యుద్ధనావలు తిరుగుటకుగూడ ఆటంకము కలుగదు. హాంగోలో రష్యావారి నౌకాశ్రయమును రక్షించుటగూడ ఇప్పటికంటె యెక్కువకష్టము కాదు. రష్యావారు ఎస్తోనియాను కలుపుకొన్నప్పుడు మాత్రమే వారు ఈరెండురేవులను వశపరచుకొనుటచేత ఓడలకు మరమ్మతుచేయు సౌకర్యములు యిచ్చుట స్వల్పముగా నుండును. ఐనను, యిచ్చట జర్మను బోట్లును కొద్దిపాటిసేవలు నుండుటకు అవకాశ ముండును.

రష్యావారి తిరుగుదాడులు

ఇదియిట్లుండ, ఎస్తోనియాసరిహద్దుదగ్గరనావో గ్రాడుకు దక్షిణముగా సోవియటు తిరుగుదాడి జరిగినట్లు తెలిసినది. ఇదివరకే నిజముగా లటేవియా, ఎస్తోనియాలయందలి జర్మనుల సైనికులకు నీలిక కలిగించుటయు, లెనినుగ్రాడువైపున జర్మనుల పురోగమనము సరకట్టుటయు, గొప్ప జర్మను సేనలను యితర సేనలనుండి వేరుచేయడము సంభవించును.

లెనినుగ్రాడు రంగములో జర్మనుల యిబ్బందులు

జర్మను రేడియో అంగీకరించుట

లండను, ఆగస్టు 30:—

లెనినుగ్రాడు రంగములో జర్మనుల యిబ్బందులు ఒక సైనికాధికారిచే జర్మను రేడియోలో నేడు (శనివారము) అంగీకరింపబడెను. ఈ 15 రోజుల యుద్ధమును నిఘోవలోకనము గానించుచు ఆయన యిట్లుచెప్పెను:— "మార్షల్ వాన్లీబాపు సైన్యములతో పోరునప్పుడు జర్మనులు మార్షల్ పుష్టుతో పోరాడు శత్రువు నెదుర్కొనవలసివచ్చుట మాత్రమేగాక, ఆయుధములతో బాగుగా రక్షింపబడిన ప్రదేశములను జయింపవలసి వచ్చెను. నేలమీద సమప్రదేశముకాక మిట్టపల్లములు కలదై సైనికులగమనమునకు చాల కష్టము కలిగించెను."

ఒడెస్సాచుట్టు ఘోరయుద్ధములు

మాస్కో, ఆగస్టు 30:—

ఒడెస్సాచుట్టును ఘోరయుద్ధములు జరుగుచున్నవి. జర్మను బాంబర్లు నగరముపై ప్రతిరోజు దాడి చేయుచున్నవి. కాని అందువలన్న ఫలితము చాల స్వల్పమని చెప్పబడు చున్నది. నగరము విమానవిధ్వంసకశతఘ్నికలచే బాగుగా రక్షింపబడియున్నది. ఒకానొక సమయమున ఈరేవు జర్మనుబాటరీకి గురియయ్యెను. ఈబాటరీనుండి కాల్చిన నాడీలు ప్రజలను భయపెట్టదలచిరి. ఈబాటరీనుండి కాల్చబడిన గుండ్లు నగర మధ్య భాగమున పడి చాలమంది స్త్రీలును పిల్లలును చనిపోయిరి. సోవియటు విమానములు బాటరీని కనుగొని దానిపై బాంబులు వేసెను. అంతటితో బాటరీపనిచేయలేదు. ఈనగరముపై దాడులు కొట్టి, పారిపోవుదరకమువి ఇంతవరకు ఫ్యాక్టరీలుగాని, సైనికప్రాంతములు గాని నష్టపడలేదు. ఒక ఆసుపత్రి, ఒకనాటకశాల, పుష్కిన్ నివసించియిట్లు నష్టపడెను. నగరరక్షణకు అవసరములేని స్త్రీలు, పిల్లలు, యితరులు రష్యను బ్లాక్ సీ నౌకాదళమువారి రక్షణమున యితర స్థలములకు తీసికొనిపోబడుచున్నారు. కాని ఈ రేవును ఆఖరువరకు రక్షించుటయందు ప్రజలకు గల నిశ్చలభావము యెంతమాత్రము తగ్గలేదు. ఇచ్చటిసేనవారు ఇటీవలనే కవచములతో రక్షింపబడిన రెండురైళ్లను (అర్మర్డ్ ట్రెయిన్స్) తయారుచేసిరి. జర్మనులు, రుమేనియనులు ఆక్రమించుకొన్న ప్రాంతములలో నివి జయప్రదముగా దాడులు గావించుచున్నవి.

ఉత్తరమున జర్మనులయిబ్బందులు

ఇది యిట్లుండ ఉత్తరమున జారుచున్న భూమిమీదుగా జర్మనులు లెనినుగ్రాడు వైపుకు రాబ్రయత్నించుచున్నారు. కాని ప్రతిఅడుగున రష్యనులు వారిని తీవ్రముగా ప్రతిఘటించుచున్నారు. జర్మనులకు అపారమగు నష్టము కలుగుచున్నది. నగరమునందలిస్థితి, ఆంతఃకలహముల సమయమున మ్యాడ్రిడ్ నగరము స్థితిని జ్ఞప్తికి తెచ్చుచున్నది. ట్రాములు ఉదయము 7 నుండి రాత్రి 8 గంటలవరకు నడుచుచున్నవి. దుకాణములు. కాఫీక్లబ్బులు తెరువబడియున్నవి. ఎండకాలము సెలవు లైనతరువాత విశ్వవిద్యాలయము మామూలు మాదిరిగా తెరువబడుచున్నది. 3500 మంది విద్యార్థులు విశ్వవిద్యాలయములో చదువుకొనుచున్నారు. విశ్వవిద్యాలయమువందలి ప్రధాన భవనము 1000 సంవత్సరములనాటిది. ఈసంవత్సరము 700 క్రొత్త విద్యార్థులు చేర్చుకొనబడిరి. విద్యార్థులచరువులు యథాప్రకారముగా జరుగుచున్నవి. ఇదియిట్లుండ ప్రజలు మిలిటరీ ఇంజనీర్ల ఆజ్ఞమీయిషీన రక్షణకార్యములయందు అప్రమత్తులై యున్నారు. చాల వీధులలో వారు ఆజ్ఞములు కట్టుచున్నారు. టాంకులను గ్వంపము చేయు బోనులను కట్టుచున్నారు. నగరపరిసరములలో ఫిరంగులను మరఫిరంగులను అమర్చుచున్నారు. ఫాక్టరీలు, కర్మాగారములు టాంకులను కార్లను మరమ్మతుచేసి, శత్రువునుండి పట్టుకొనబడినసామగ్రిని ఉపయోగమును ప్రజలకు నేర్పుచున్నారు. హిట్లరు మూడవ పోటులను యెక్కువ ప్రయోజనము కలుగలేదు ప్రోపెట్రోవస్కీ చుట్టు రష్యనులు నిరుపయోగము చేసిన కొన్ని ఫాక్టరీలు జర్మనుల వశమగుట తప్ప మరేఫలితము కలుగలేదు.

ఫిన్లెండు గల్ఫులో గొప్ప నౌకాయుద్ధము

లండను, ఆగస్టు 30:—

గల్ఫు ఆఫ్ ఫిన్‌లాండులో రష్యా యుద్ధనావలకును జర్మను యుద్ధనావలకును గొప్ప యుద్ధము జరుగుచున్నట్లు ఒక అమెరికను విలేఖరి తెలుపుచున్నాడు.

టాలినునందలి రష్యను సేన లెనినుగ్రాడుకు పంపబడుట

టాలినునందలి సోవియటు సైన్యము లెనినుగ్రాడు ప్రాంతమునకు పంపబడిరనియు, ప్రయాసపడి ప్రయాణముచేసిన మీదట ఈ సైన్యము లెనినుగ్రాడులో విశ్రాంతి గైకొనుచున్నదనియు ఏజన్సీ విలేఖరి తెలుపుచున్నాడు.

ఆవరల్ హారిమెను

మాస్కో వెళ్లుటకు పూర్వము లండను వెళ్లెను

లండన్, ఆగస్టు 30:—

అరువు, కవులు శాసన పరిపాలకుడను ఆవరల్ హారిమెనుగారు మూడురాజ్యాల సభకు అమెరికాప్రతినిధిగా మాస్కో వెళ్లుటకు పూర్వము లండను రానున్నాడు.

రవీంద్రునకు స్మారకచిహ్నము

బెంగాలునాయకుల విజ్ఞప్తి

విశ్వభారతి చిరస్థాయిగా నుండునట్లు చేయవలెను

కలకత్తా, ఆగస్టు 30:—

ఇవ్వాళ సాయంత్రం టౌనుహాలులో శ్రీమతి సరోజినీదేవి అధ్యక్షతనను రవీంద్రనాథ్ స్మారకసభ జరిగినది. ఈసభలో రవీంద్రుని స్మారకచిహ్న సంస్థాపననుగురించి సర్ తేజబహదూరు సప్రూ, గౌ॥ ఏ. కె. ఫజులులు హక్కు, జస్టిసు సి. సి. బిశ్వాస్, డా॥ బి. సి. రాయి, రామానంద ఛటర్జీ, శ్రీ శరశ్చంద్రబోసు, డా॥ శ్యాము ప్రసాదముఖర్జీ, కిరాణ్‌శంకరరాయి గారలు మాట్లాడిరి.

ప్రథమముగా శ్రీమతి సరోజినీదేవి మాట్లాడుచు రవీంద్రునియందు భారతసంస్కృతి, విజ్ఞానము ప్రతిభ మూర్తీభవించియుండెననియు, అట్టి సౌందర్యోపాసకుడు ప్రపంచములో లేడనియు భారతీయుల ఆశయము లన్నియు ఆయనముఖతః నెల్లడి యయ్యెననియు జెప్పెను.

అంతట సర్ తేజబహదూరు సప్రూగారి ప్రతిపాదనపై రవీంద్రకవీంద్రుడు యీ దేశమునకు జేసినసేవకు దగిన స్మారకచిహ్నము నేర్పాటుజేయుటకుపై అ. భా. టాగూరు స్మారకనిధిని స్థాపించి విశ్వభారతి చిరస్థాయిగ నుండునటుల దోడ్పడవలె నను తీర్మాన మామోదింపబడెను. వివిధరాష్ట్రప్రతినిధులు 210 మందిగల కమిటీ నియమింపబడెను. ఇందు సంస్థానాధీశులు పోషకులుగా నుండునటుల గోరుటకు యీ కమిటీ కధికారమిచ్చుచు మరియొక తీర్మానము చేయబడెను.

సర్ సప్రూగారు తీర్మానముపై మాట్లాడుచు రవీంద్రునికంటివానిని ముందు గవలోమనియు, ఆయన మనకు ఐకమత్యసందేశము నొసగెనవియు, ఆయన నిర్మించిన సంస్థ విశ్వభారతిని పోషించు భారము భారతీయులందరమీదను గలదనియు జెప్పి జాతిమత భేదము లేకుండ, చిన్న పెద్ద భేదములేకుండ అందరును యీ నిధికి ధనము నొసంగవలెనని కోరిరి.

శ్రీమతి సరోజినీదేవి సభను ముగించుచు గాంధిమహాత్ముడు పూనాలో ఉపవాసము జేసి మరణశయ్యపైనున్నతరి రవీంద్రునిరాకను సభ్యులకు జ్ఞప్తికితెచ్చి, వారు భేదములను ఒకరినొకరు కౌగిలించుకొన్నపుడు సత్యము, సౌందర్యము ఒకటే యనుభావము లెల్లమయ్యెననియు జెప్పి, విశ్వభారతియే రవీంద్రునకు స్మారకచిహ్నమనియు, దాని నే యుద్ధరించవలెనని కోరిరి. విశ్వభారతి రవీంద్రుని ప్రేమపుత్రిక కాని రవీంద్రుడు స్వాతంత్ర్యమూర్తి అని చెప్పి ఆమె సభను ముగించెను. (అ. ప్రె.)

యం. యస్. ఆనీ స్థానం

సెంట్రలు అసెంబ్లీ బై-యెలెక్షను

కాంగ్రెసు పోటీచేయునా?

వార్ధా, ఆగస్టు 31:—

యం. యస్. ఆనీగారిని వైస్రాయి కౌన్సిలుసభ్యులుగా నియమించినందువల్ల సెంట్రలు అసెంబ్లీకి జరిగే బై-యెలెక్షనులో కాంగ్రెసు పోటీచేయవచ్చునా అనే విషయాన్ని వీరాధ్యక్షుడు కాంగ్రెసు అధ్యక్షుడే యిష్టము వచ్చినటుల నిర్ణయింపవచ్చునని ఆయనకే గాంధిమహాత్ముడు వదలివేసినటుల తెలియుచున్నది.

కాంగ్రెసే పోటీచేయ నిశ్చయించుకొనినయెడల వీరారు బ్రాహ్మణేతర నాయకులు మాజీమంత్రి ఆర్. యం. దేశముఖుగారు గాని, యోట్లాలు వాస్తవ్యులు యం. పి. జోషీగారుగాని పోటీచేయవచ్చును. వీరిద్దరు గూడా మధ్యరాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యులే. (అ. ప్రె.)

కాశీ హిందూ విశ్వవిద్యాలయం

విరాళములనై వైస్‌ఛాన్సలరు విజ్ఞప్తి

కాశీ, ఆగస్టు 30:—

కాశీ హిందూ విశ్వవిద్యాలయం ప్రారంభమై 26 యేండ్లగునని 1942 జనవరి 21 వ తేదీని రజతోత్సవము జరుగునని, దానికున్న 20 లక్షలఅప్పు తీసివేయవలెనని అందుకు రజతోత్సవానికి, విశ్వవిద్యాలయం యితోధికంగా పనిచేయటానికి ధనసహాయం చేయాలని వైస్‌ఛాన్సలరు సర్ రాధాకృష్ణగారు విజ్ఞప్తి చేయుచున్నారు. (అ. ప్రె.)

ఇండియా - బర్మా యెన్నికలు

ఆపివేయు బిల్లు

అసెంబ్లీలను రద్దుచేయదమ్మును

సిమ్లా, ఆగస్టు 30:—

ఇండియా బర్మారాష్ట్ర శాసనసభల ఎన్నికలు ఆపివేయుచు ప్రభుత్వసభలో జూలై 31 తేదీని ప్రవేశపెట్టబడిన బిల్లు యీ క్రింది విధముగా ఉన్నట్లు తెలియుచున్నది:—

(1) క్లాజు (1) 1935 భారతప్రభుత్వ చట్టము ప్రకారము ఇండియాలోని రాష్ట్రములలో మొదట నేర్పడిన లెజిస్లేటివు అసెంబ్లీలు, ఆ చట్టము 61 సెక్షను (2) సబ్‌సెక్షనులో యెట్లున్నప్పటికి, యుద్ధకాలము ముగిసినపిదప 12 మాసములవరకు ఆచరణలో నుండును. అయితే చట్టము 62 వ సెక్షను (2) సబ్‌సెక్షనుక్రింద యీ కాలములోపల రద్దు చేయవచ్చును.

(2) 1935 బర్మా ప్రభుత్వచట్టము ప్రకారము మొదట యేర్పడిన ప్రజాప్రతినిధులసభ ఆ చట్టము 18 సె (4) సబ్‌సెక్షనులో యెట్లున్నను యుద్ధకాలము ముగిసినపిదప 12 మాసములు ఆచరణలో నుండును. అయితే అ సెక్షను (2) సబ్‌సెక్షనుక్రింద యీకాలములో రద్దుచేయవచ్చును.

(3) ఈ సెక్షనులో 'యుద్ధకాలము' అనగా అర్థము 1939 డిఫెన్సు చట్టము ఆచరణలో నున్నంతకాలము అని. ఈ చట్టమును 1941 ఇండియా బర్మా ఎలెక్షనుల పోస్టుపోనుమెంటు చట్టము అని వాడెదరు.

(అ. ప్రె.)

వార్తలు-విశేషాలు

పెషావరుజిల్లా కాంగ్రెసు కమిటీకార్యదర్శి శోభారాంగారికి ఇండియా డిఫెన్సు రూల్సుక్రింద అసిస్టెంటు కమిషనరు ఒక సంవత్సరం కఠినశిక్ష విధించిరి.

* * *

రై. ఆ. సర్ ఆక్బరు హైదరీగారు బొంబాయిలో ప్రభుత్వమువారు నడుపుతున్న యుద్ధ ప్రచార కార్యాలయమును చూచిరి. అక్కడ విక్టరీస్టాలు, విక్టరీకాఫీ మాని బొమ్మన్నవని స్టాలుకు నూరురూపాయలు, కాఫీకు 50 రూపాయలు విరాళమిచ్చిరి.

* * *

అ. భా. కాంగ్రెసు సంఘకార్యాలయం కార్యదర్శి సాదికుఅలీగారు యివ్వాళ 31వ తేదీ పూనాచేరిరి.

* * *

పూరీ సత్యనారాయణస్వామి బంగారు జెండినగలను యెవరో దొంగలించినట్లు తెలియుచున్నది. ఈదేవుని గుడి జగన్నాథాలయ ఆవరణంలోనే ఉంది. వేలకొలదీ యాత్రీకులు వస్తుంటారు. ఈదొంగతనాన్ని గురించి పోలీసువారు విచారణచేస్తున్నారు

సం॥ రా॥ కౌన్సిలు

అధ్యక్షుడు సభ్యులను సమావేశపరుచుట

లక్నో, ఆగస్టు 30:—

సం॥ రా॥ లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులు దాదాపు 60 మంది. తత్సభాధ్యక్షుడగు సర్ సీతారామ్‌గారిచే సమావేశపరుపబడిరి. శాసనసభలో తాత్కాలికముగా విరమింపబడిన తరువాత శాసనసభ్యులు సమావేశపరుపబడుట కిదియే మొదటిసారి. సర్ సీతారామ్‌గారును, మరికొందరును యిప్పటికి వచ్చిరి. రాష్ట్రమునకు సంబంధించిన అనేకవిషయములను వారు నేడు యిష్టాగోష్టిగా చర్చింతురు. కొందరు సభ్యులు తీర్మానములను ప్రతిపాదించుటకు నోటీసిచ్చిరి. ఈ తీర్మానములుగూడ యిష్టాగోష్టిగా చర్చింపబడును. సభ్యులు రేపు సమావేశమై తీర్మానములు గావింతురు.

(అ. ప్రె.)

అఖండ హిందూస్థానుసభ

సర్ తేజబహద్దూరుసప్రూవైఖరి

అలహాబాదు, ఆగస్టు 30:—

కలకత్తాకు బయలుదేరి వెళ్లుటకు పూర్వము యిటీవల లక్నోలో జరిగిన అఖండ హిందూ స్థాన మహాసభ విషయమై సర్ సప్రూగారు తన వైఖరి విస్పష్టము చేసెను.

పాకిస్తాను తన కిష్టము లేకపోయినను, లక్నోలో జరిగిన సభలోగాని మరే సభలోగాని తాను చేరదలపలేదని సప్రూగారు చెప్పెను. మర్యాదకై తాను సభ జయప్రదముగా జరుగుగాకయని సందేశమంపినంతమాత్రమున సభలో చేయబడిన ఉపన్యాసములను, తీర్మానములను తనకు యిష్టమని తలపరాదు. అని సప్రూగారు సభానిర్వాహకులలో నగ్రగణ్యుడగు హరిరామ్‌సింగ్‌కు వ్రాయుచున్నాడు. (అ. ప్రె)

ఆలివరు గోల్డుస్మితు

లండనుపై దాడి జరిగినపుడు పడిపోయిన ఆలివరు గోల్డుస్మితు మహాకవి శిలావిగ్రహము

పోర్టరు పనులు చేయు స్త్రీలు

ఇంగ్లాండులో రైల్వేస్టేషనులలో స్త్రీలే పోర్టరు పనులు చేయుచున్నారు. ఇరువురు పోర్టరు ఉడుపులతో సామానులను మోసుకొనిపోవుటను ఈదృశ్యము చూపుచున్న

మంటలార్చు వాలంటీరులు

లండనులో మంట లార్చు వాలంటీరు దళమువారికి ఆస్బెస్టాస్‌తో తయారుబడిన ఉడుపులు ఇవ్వబడినవి. ఈ ఉడుపులు ధరించి మంటలలో తిరిగినను మంట వీరికి తగులదు ఉడుపులు కాలునను భయము లేదు.

యుద్ధనావలో ఫిరంగిబురుజు

పిడోరను అను పోలాండు యుద్ధనావలో ఫిరంగి బురుజు, శత్రువుపైకి సిద్ధముగ నున్న సైనికుడు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press 6 7. & Thambu Chetty Street, Madras.